ISSN 0979-9789

# అభిసారిక

Sex Education for you

మార్చి 2013 రు. 10



సెక్సు సందేహాలు
- సమాధానాలు'

సంతానం లేకపోతే ?

సెక్సు విజ్ఞాన
విషయాలు

పరిమళోద్యానం

ఎడిటర్: డా॥ పూషా Ph.D.,FCSEPI

www.abhisarika.com



మార్గదర్శకులు: కీ॥శే॥ శిరీష, రాంషా


ఎడిటర్ : డా పూషా
Ph.D., FCSEPI
అసోసియేట్ ఎడిటర్స్ :
పద్మావతి,
క్రాంతికార్


# అభిసారిక


లైంగిక ఆరోగ్య మాసపత్రిక

సంపుటి : 64
సంచిక :3
మార్చి 2013



**చందా వివరాలు:**

1 సం॥ చందా . రు. 100

2 సం.చందా రు. 180

5 సం. చందా రు. 400

**ఏజెంట్లు, పాఠకులకు గమనిక:**

Demand Drafts (D.Ds) "Ramsha-Sirisha Publications" పేరిట SAMALKOT లో చెల్లింపబడేలా Andhra Bank, State Bank, Central Bank of India, Bank of India, Canara Bankలపై మాత్రమే తీసి పంపాలి. ఇతర బ్యాంకుల D.D లు పంపితే DVR Poosha అను పేర Kakinadaలో చెల్లింపబడేలా పంపాలి. లేనిచో రు. 50 అదనంగా పంపాలి. Online లో చెల్లించాలంటే ఎకౌంట్ వివరాలకు ఫోన్ చేయండి.



**ABHISARIKA**
40, Industrial Estate,
Samalkot - 533 440,
Ph/Fax (0884)-2327454
poosha@abhisarika.com


ఈ సంచికలో...


❖ పెళ్ళంటే... నూరేళ్ళ పంట - డా॥ యర్రా నాగేశ్వరరావు, ఎం.బి.బి.ఎస్ 2

❖ గర్భాశయం జారితే...? - డా. జగదీశ్వరి, ఎం.డి. 5

❖ సెక్సు సందేహాలకు జవాబులు 7

❖ సంతాన లేమి - అపోహలు, అనుమానాలు 10

❖ పరిమళోద్యానం కీ.శే. రాంషా 13

❖ అత్యాచారం కాదు .. లైంగిక దాడి 18

❖ ఎస్కిమోల ప్రేమ జీవితం 19

❖ విద్యార్థులకు ఆహారం, ఆరోగ్యం, యోగా - క్రాంతికార్ 22

❖ అలా అయి ఉంటేనా? - క్రాంతికార్ 24

❖ ఏమిటి మీ సమస్య? - క్రాంతికార్ 26

❖ అడగండి చెబుతాను - డా. పూషా 29-40


**మాతేవ రక్షతి పితేవ హితే నియుంక్తే।**
**కాంతేవ చాభిరమయ త్యపనీయ ఖేదమ్।**
**కీర్తించ దిక్షు వితనోతి తనోతి లక్ష్మీం।**
**కిలకిం న సాధయతి కల్పలతేవ విద్యా॥**

విద్య కల్పవృక్షం లాంటిది. అన్ని కోరికల్నీ తీర్చే సాధనం అదే. ఎందుకంటే విద్య తల్లిలా రక్షిస్తుంది, తండ్రిలా హితం బోధిస్తుంది, భార్యలా దుఃఖాన్ని పోగొట్టి సంతోషపరుస్తుంది. ఐశ్వర్యాన్నిస్తుంది. నలుదిక్కులా కీర్తి వ్యాపింప చేస్తుంది. విద్య చేయలేనిదేమిటి? అందుకే విద్యని అలక్ష్యం చెయ్యకూడదు.

# పెళ్ళంటే...



# ... నూరేళ్ళ పంట!

డా॥ యర్రా నాగేశ్వరరావు

పెళ్ళి జీవితకాలబంధం. కుటుంబ జీవితానికి హేతువు. సాంఘిక భద్రత, కట్టుబాట్లకు పునాది రాయి. పెళ్ళికి సమగ్రత చేకూర్చేది రసవంతమైన శృంగారం, సంభోగం, తత్ఫలితంగా సంతానం.

స్మృతుల్లో చెప్పినట్లు పెళ్లి కేవలం పిల్లలకోసమే కాదు. అంతకంటె ముఖ్యమైన లక్ష్యం యువతీ యువకుల ఆనందం. అది శారీరకమూ, మానసికమూ కూడ.

## దృఢమైన బంధం

దృఢమైనది, శాశ్వతమైనది, జీవితకాలంలో ఒకేసారి సాధ్యమయ్యేది ఒకే ఒక బంధం – వివాహ బంధం. (విడాకులు, మళ్ళీ పెళ్ళిళ్ళు – వీటి ప్రసక్తి వద్దు. మనం ప్రేమ పూరితమూ, సుధాసాగరము ఐన వైవాహిక జీవితాల గురించి మాట్లాడుతున్నాం). ఈ బంధం శారీరకంగాను, మానసికంగానూ, సాంఘికం గానూ ఇద్దర్ని ఒకటి చేసే పవిత్రబంధం. శరీరాలు ఏకమై, ఏకాత్ములై తాదాత్మ్యం పొందేటట్లు చేసే మధుర బంధం.

పెళ్ళంటే ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఒకరికొకరు బేషరతుగా లొంగిపోవడం. ఈ లొంగు బాటుకు ఆధారం కేవలం ఒకరిమీద ఒకరికున్న నమ్మకమే. మంచికి చెడుకి లొంగక, ఆరోగ్య అనారోగ్యాలను లెక్కించక, ఆర్థిక ఒడిదుడుకులకు కృంగిపోక, కడదాకా ఒకరికోసం ఒకరు నిలబడాలని చేసుకునే ఒప్పందం.

పెళ్ళంటే ప్రతి చిన్న విషయానికి, పెద్ద విషయానికి భార్యాభర్తలమధ్య జరిగే నిత్యనూతన సర్దుబాటు. సర్దుకుపోవట మంటే ఒకరికోసం ఒకరు చేసే చిన్న, పెద్ద త్యాగాలు! ఇది సాధ్యపడేది భార్యాభర్తలు ఒకర్నొకరు మన్నించ గల్గితేనే. ఆదరించగల్గితేనే, అభిమానించ గల్గితేనే. అవతలి మనిషి చెప్పేది, చేసేది మనకు మనం నచ్చచెప్పుకోగల్గితేనే సర్దుబాటు. దానివలన శారీరకంగా, మానసికంగా ప్రశాంతత చేకూరుతుంది.



పుట్టుకతోనే నేను మరొకరికోసం అనే భావన ఎవరిలోనూ ఉండదు. కాగా ఈ భావన పెళ్ళితోనే అంకురిస్తుంది. అందుకే పెళ్ళికి అంతిమ ధ్యేయం 'నేను మరొకరి సొత్తు' అనే భావన ఆచరణలోకి తెచ్చుకోవటమే. కనుకనే "పెళ్ళాం బెల్లం తల్లేమో అల్లం" వంటి సామెతలు పుట్టాయి.

పెళ్ళి అనేది ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండే స్నేహం లాంటిది కాదు. దంపతుల మధ్య ఇవ్వటమే కాని తీసుకునేదంటూ ఏమీ లేదు. ఇవ్వటం వల్ల కలిగే ఆనందమే ఇచ్చినవారికి దక్కుదల.

పెళ్ళంటేనే యువత గుండెల్లో మధురమైన ఊహలు రేకెత్తుతాయి. ఆ వయసుకు అవి సహజమే. ఐతే పెళ్ళి చేసుకోబోయే ముందు – అబ్బాయిగాని – అమ్మాయిగాని ఆలోచించి సమాధానం చెప్పుకోవలసిన ప్రశ్న – 'నేను పెళ్ళెందుకు చేసుకుంటున్నాను'?

## పెళ్ళెందుకు చేసుకోవాలి?

జీవితంలో ఒంటరిగా బ్రతుకలేము కనుక, జీవితాన్ని సుఖమయం చేసుకోవటం కోసం, శారీరక అవసరాలు తీర్చుకోవటం కోసం పెళ్ళి చేసుకుంటాము. ఐతే

మన కోసం మనకు తోడుగా వచ్చిన వ్యక్తిమీద మనకు గౌరవభావం ఉండాలి. అట్లా వచ్చిన మనిషిని సంతోషపెట్టడం మన కనీస బాధ్యత. ఈ భావం – వీటి బాధ్యత నుంచే ప్రేమ పుడుతుంది.

వివాహమనే ఉమ్మడి వ్యవస్థలోకి ప్రవేశించే ఇద్దరూ భిన్న మనస్తత్వాల వారు కావచ్చు. వారి వారి భావాలు, అభిప్రాయాలు ఒకటి కాకపోవచ్చు. కనుక ఒకరికోసం ఒకరు సర్దుకుపోవాలి. అవతలి వ్యక్తిలోని చెడును పట్టించుకోకుండా, మంచిని మాత్రమే చూడగల మంచి మనసు పెంచుకోవాలి. అప్పుడే వారి సహజీవితం శాంతియుతమూ ఫలప్రదమూ అవుతుంది. ఈ సహజీవనమే వివాహబంధానికి పుష్టి.

కాగా సంసారంలో విభిన్నాంశాల కారణంగా సమస్య లొస్తుంటాయి. కాని భిన్నత్వంలోనే ఏకత్వం సాధించగల్గితేనే పరమానందం లభ్యమౌతుంది. అట్లా సాధించగలవారి జీవితాలు పడుగుపేకల్లా అల్లుకుపోయి జీవితంలో ఏకాత్మత, తాదాత్మ్యత సాధించడానికి వీలుంటుంది. ఈ సాధనకు కావలసినది పరస్పర అవగాహన, ఆరాధనా భావం. ఈ రెండూ ఎంత ఎక్కువగా వుంటే వారిలో నుండి పుట్టే ప్రేమ అంత బలంగా ఉంటుంది.

## పెళ్ళి ఇందుకైతే మాత్రం వద్దు!

డబ్బుకోసం, సంఘం కోసం, సంఘంలో మంచి స్థానం సంపాదించు కోవటం కోసం మాత్రం పెళ్ళి చేసుకో కూడదు. పెళ్ళికి ముందే కాలు జారి సమాజం కళ్ళ పడకుండా చేయడానికి మాత్రం పెళ్ళి చేసుకోవద్దు. తల్లిదండ్రుల కోసం, తాత ముత్తాతల మురిపెం తీర్చటం కోసం పెళ్ళివద్దు. ఊడిగం చేసే పనిమనిషి కోసం, వంట చేయడం కోసం, బట్టలుతకడం కోసం పెళ్ళి చేసుకో నక్కర లేదు. అందరూ చేసుకుంటున్నారు, మనమూ చేసుకుంటే పోలా అనే ధోరణి వుంటే అసలు పెళ్ళే వద్దు.



## మీ పెళ్ళి ఫలప్రదం కావాలంటే...

జరిగే ప్రతి పెళ్ళీ విజయవంతం కాదు పెళ్ళి ఫలప్రదం కావటం కేవలం కాకతాళీయమూ కాదు. అది ప్రయత్న పూరితం. మానసిక పరిపక్వతకు నిదర్శనం.

అందుకే పెళ్ళి చేసుకుని, పిల్లల్ని కనే నాటికి యువతీ యువకులు శారీరక, మానసిక పరిపక్వత పొంది వుండాలి. కాగా వయసొచ్చినా సరే, మన సమాజంలో పెళ్ళి కాకుండా సంభోగం నిషిద్ధం. కనుకనే వయసు రాగానే సెక్స్ కోసం ఆదుర్దాగా పెళ్ళి చేసుకునే వారున్నారు.

## స్థిరపడకుండా పెళ్ళిచేసుకుంటే?

ఈ ఆదుర్దాలో సాంఘిక ఆర్థిక స్థితిగతుల్ని పట్టించుకోరు. చిన్న వయసులో ఆర్థిక ఇబ్బందుల మధ్య గర్భధారణ, సంతానప్రాప్తి!

భార్యకు మల్లెపూలు కావాలంటే అమ్మగాని, నాన్నగాని డబ్బులు ఇవ్వాలి. అడగటానికి సంకోచం, అభిమానం. బికారిగా ఉంటూ ఉద్యోగాన్వేషణ చేసుకుంటూ పిల్లల్ని కనటం.

ఇరుకింట్లో ఎలా? మనం కోరే ఇల్లు తీసుకుందాం అంటూ భార్య నస. 'డబ్బేలా' అని ఆయన విసుక్కోవటం. 'మా నాన్న ఇచ్చిన కట్నం ఏమైందని' ఆమె నిలదీయటం : చేతకాక భార్యను బాదటం – ఇవేగా మన తొందరపాటు పెళ్ళిళ్ల ఫలితాలు!

## వయసుల్లో తేడా

వయోభేదం కూడా భార్యా భర్తల మధ్య సమస్యల్ని సృష్టిస్తుంది. 22, 25 సం॥లు వయసులో వున్న స్త్రీ పురుషులకు జరిగే వివాహం ఆదర్శవంతంగా ఉండే అవకాశాలు బాగా ఎక్కువ. వయసు మీరితే శారీరకానందం ఎక్కువగా వుండదు. మరీ చిన్న వయసైతే, మానసిక శారీరక ఎదుగుదల సరిపోని కారణంగా దాంపత్యం నరక కూపమయ్యే ప్రమాద ముంది.

వివాహబంధం తెచ్చి మన నెత్తిమీద పెట్టే బాధ్యతల్ని స్వీకరించి, నిర్వర్తించగల పరిపక్వత ఉంటేనే పెళ్ళి చేసుకోవాలి. పెళ్ళినాటికి వారు

ఆర్థికంగా స్వతంత్రులై వుండాలి. ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్న జంట ఒకరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడ నవసరం లేదు.

అటువంటివారు ఉమ్మడి కుటుంబానికి దూరంగా ఉంటూ రోజురోజుకీ వారు ఒకరికొకరు దగ్గరవుతూ హాయిగా వుంటే తప్పేమిటి? ఇంట్లో ఎవరు సంపాదిస్తున్నారు? పెత్తనం ఎవరిది? వంటి చచ్చు ప్రశ్నలకు తావివ్వకూడదు. ఆడదాని సంపాదనమీద నేనెందుకు బ్రతకాలి? అనిపించే మగవాడి దురభిమానం సంసార సౌధాన్ని ఊరికే కుప్పకూల్చగలదు. నీ డబ్బూ, నా డబ్బూ అంటూ ఉండకూడదు.

ఒకరికొకరు పూర్తిగా అర్పణమైపోయిన తర్వాత, అక్కడ డబ్బుకి విలువేది?

భార్యాభర్తలిద్దరూ కూర్చుని వాస్తవానికి దగ్గరగా ఆలోచించి నిర్ణయాలు తీసికోవాలి. పెళ్లయిన తర్వాత అవతలి వ్యక్తిని మనకనుకూలంగా మార్చుకోవచ్చుననే ధోరణి వెర్రితనం. అవతలి వ్యక్తి కనుకూలంగా మనం మారదాం అనే ధోరణిలో పెళ్ళి చేసుకుని అలాగే ఆచరిస్తే మొదట్లో కాస్త ఇబ్బందిగా వున్నా త్వరలోనే ఆలుమగలు కలిసి 'గృహమే కదా స్వర్గసీమ' అని పాడుకోవచ్చు.

## పిచ్చి కుదిరితేనే పెళ్ళి

పెళ్ళి చేస్తే పిచ్చి కుదురుతుందని సామెత. అంటే పిచ్చి తగ్గటానికి పెళ్ళి చేస్తున్నారు బాగానే వుంది. మరి తర్వాత తగ్గకపోతేనో? అందుకే సామెత మారాలి. పిచ్చి కుదిరితేనే పెళ్ళి. అప్పుడే పెళ్ళి ఫలప్రదమయ్యేది.

నలుగురి మెప్పు పొందేలా తమ దాంపత్యం ఉండాలనుకునే దంపతుల్లో అవగాహన బాగా ఉండాలి. ఒకరి కోరికలు, ఆశలు, ఆశయాలు అవసరాలు తీర్చడానికి రెండవ వారు ఆరాటపడాలి. ఈ అవసరాలు ఆకలి, సెక్స్‌లాగా శారీరకమూ కావచ్చు.

భద్రత, తన మాట నెగ్గాలనే పట్టుదల తనని ఇతరుల కోరుకోవాలనే మనస్తత్వం, తను



చేసే మంచిపనికి మెప్పుదల, పొగడ్త లభించాలనుకోవటం వగైరాలు కావచ్చు. ఇవన్నీ మానసికం. (తెలివిగల భర్త చిన్నచిన్న పొగడ్తలతో భార్యను సంతోషపెడతాడు. ఆమె సంతోషం తనకు సంతోషం కనుక!)

## ఎక్కువకాలం అలగకండి!

కారణమేదన్నా కానివ్వండి. భార్యా భర్తలు ఎక్కువ రోజులు మాట్లాడు కోకుండా బిగదీసికుంటే అది వారి దాంపత్యాన్నే దెబ్బతీయవచ్చు. స్పర్ధలవల్ల ఏర్పడిన నిశ్శబ్దం, ఎక్కువ కాలం కొన సాగితే వివాహబంధమే దెబ్బతింటుంది.

దంపతులమధ్య అనుబంధం దిన దిన ప్రవర్ధమానమైతే వారి పెళ్ళి ఫలప్రదమే. ఆ అనుబంధానికి పునాదిరాళ్ళు నమ్మకం, గౌరవం. ఇవి భార్యాభర్తలిద్దరిలోనూ ఉండాలి. బ్రతకాలనే ఆరాటం, డబ్బు సంపాదిం చాలనే తాపత్రయం, పుట్టబోయే పిల్లల్ని బాగా చదివించి సంఘంలో వారికొక హోదా కల్పించాలనే ఆశ, ఇంకా ఇలాంటి వెన్నో వివాహ బంధానికి అనుబంధాలు.

చేసుకున్న పెళ్ళి మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లాలంటే భార్యా భర్తలు ఒకరినొకరు గౌరవించు కుంటూ, ఒకరి కష్టసుఖాలు ఒకరు పంచుకుంటూ, రెండవవారితో మానసికంగా తాదాత్మ్యం పొందాలి.

కాని వీటన్నిటికంటే ముఖ్యమైనదీ వాస్తవమైనదీ, బలమైనదీ లైంగిక అనుబంధం. ఐతే నూతన దంపతుల సిగ్గు బిడియాలతో సతమత మవుతారు. ఇద్దరిలోనూ సంకోచం. ఏం చేస్తే అవతలి వారేమనుకుంటారోనని వెరపు. దీనికితోడు అజ్ఞానం, అపోహలు. వారి మనసులో రకరకాల అనుమానాలు, భయాలు ముప్పిరిగొని ఉంటాయి.

కాలం గడిచేకొద్దీ వీటన్నింటినీ కొంతవరకు జయించి, సంసారనౌకను ఒక దారిలోకి తేగల్గుతారు. కాని నేటి ప్రపంచంలో కాలానికున్న విలువ దృష్ట్యా నూతన దంపతులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలి. ఇదుగో, ఇటువంటప్పుడే మారేజి కౌన్సిలర్, సెక్సాలజిస్ట్ వంటివారు ఉపయోగపడేది.

## సంసార నౌక సాఫీగా సాగాలంటే...

పెళ్ళి ఫలప్రదమైతే సంసారనౌక ఎటువంటి తుఫానులకైనా తట్టుకుంటూ నిలబడుతుంది. ప్రేమ అనేది ఒక దివ్యమైన అనుభూతి. వివాహ బంధంలో ముడిపడ్డ స్త్రీ పురుషుల మధ్య విధిగా ఉండవలసిన తియ్యటి భావన. భార్యా భర్తలమధ్య ఉండే ప్రేమ ఆ జంటనౌక సమతుల్యతతో నడిపిస్తుంది. ★

# గర్భాశయం జారితే...?

## (Uterine Prolapse)

**Dr. S. JAGADEESWARI**
M.D., D.G.O., F.A.I.M.S.
Professor of Obstetrics & Gynaecology,
Rangaraya Medical College (Retd)
and
Obstetrician & Gynaecologist, Civil
Surgeon Govt. General Hospital, Kakinada

ప్రొలాప్స్ అంటే ఏదైనా అవయవం స్వస్థానంలోంచి కిందికి జారటం అన్నమాట. స్త్రీలకి గర్భాశయం బీజవాహిక గుండా జారి బయటకు తొంగిచూడటం అనేది ఎక్కువగా కనిపిస్తుంది. గర్భాశయానికి దగ్గరగా ఉండటంవల్ల దానితోపాటు మూత్రాశయం, పురీషనాళం (రెక్టమ్) కూడా తరుచు బీజవాహికలోంచి జారి, వాటికి సంబంధించిన బాధలు వస్తూంటాయి. ఇన్ని అవయవాలూ కలిసి జారటాన్ని జెనిటల్ ప్రొలాప్స్ అంటాము.

ప్రొలాప్స్ అనేది ఎవరికి వస్తుంది – ఎందుకు వస్తుందో చూద్దాం.

ప్రతి స్త్రీకి గర్భాశయం చేసే ముఖ్యమైన పని గర్భధారణ! అంటే తొమ్మిది నెలలూ ఒక పద్ధతిగా ఎదుగుతూ పిండాన్ని జాగ్రత్తగా కాపాడడం. అంత బరువూ (5–6 కేజీలు) మొయ్యాలంటే కొంత స్వశక్తి కూడా కావాలి కదా! అంచేత గర్భాశయం కండరాన్ని పెంచుతుందన్నమాట.

ఇక డెలివరీ సమయంలో బేబీతో పాటుగా క్రిందకి జారిపోకుండా గర్భాశయం తన్నుతాను కాపాడుకునేందు కోసం భగవంతుడు గర్భాశయానికి బలమైన ఆధారాలు ఏర్పాటు చేశాడు.

బిడ్డకూ బిడ్డకూ అట్టే ఎడం లేకుండా పిల్లల్ని కనేవారిలో చాలామందికి ఈ ఆధారాలు బాగా సాగిపోయి, బలం తగ్గి ప్రొలాప్స్‌కి దోహదం చేస్తాయి. అలాగే, ఇదివరకు కాలంలో చాలామంది ఇంటి దగ్గర డెలివరీలు అయినప్పుడు అనవసరంగా స్ట్రెయిన్ చేయించి ఈ ఆధారాలు బలహీనం అవడానికి కారణం అయ్యేవారు. ప్రస్తుత పరిస్థితులలో ఆ కారణం అట్టే లేనట్లే అనుకోవాలి.

ప్రతి స్త్రీ చర్మ సౌందర్యానికి, అవయవ పటుత్వానికి ఈస్ట్రోజన్ హార్మోన్ చాలా అవసరం. మెనోపాజ్ తరువాత ఈ హార్మోన్ శరీరంలో తగ్గిపోయి, చర్మం వదులయి ముడతలు పడి వ్రేలాడినట్లే గర్భాశయాన్ని పట్టి ఉంచే తాళ్ళు, కండరాలు వదులయి ప్రొలాప్స్‌కి కారణం అవుతాయి. అంటే డెలివరీలో ప్రారంభం అయిన డేమేజీ బహిష్టులు ఎగించే సమయానికి బయటపడుతుంది. అందుకే 80 శాతం స్త్రీలు ఈ సమస్య గురించి మెనోపాజ్ తరువాతే వస్తారు.

గర్భాశయం జారిపోవటానికి దగ్గు, మలబద్ధం కూడా కారణాలని కొంతమంది



*జారిన గర్భాశయం యోని మార్గంగుండా తొంగిచూస్తోంది.*




*గర్భసంచి యోని మార్గం గుండా ఎంతమేరకు దిగువకు జారిపోగలదో చూడండి. (3) లో మొత్తం గర్భాశయమే బయటకొచ్చేసింది.*



*గర్భసంచి, మూత్రసంచి కలిపి బయటకు జారేయి.*

శాస్త్రవేత్తలు రాస్తారు. కానీ చాలా తక్కువ శాతం మందిలో మాత్రమే ఇవి దోహదం చేస్తాయి. కనుక దగ్గు రాగానే 'బాబోయ్, ప్రొలాప్స్ వస్తుం'దని భయపడాల్సిన పనిలేదు.

కొంతమంది చిన్న వయసు స్త్రీలకి పిల్లలు పుట్టకముందే ఈ కంప్లయింట్ ఉంటుంది. దురదృష్టవశాత్తూ వీళ్ళలో పుట్టుకతోనే సపోర్ట్సు, కండరాలు వీక్‌గా ఉంటాయి. అందువల్ల పిల్లలు పుట్టకమునుపే కాని, లేదా ఒక బేబీ పుట్టిన వెంటనే కాని, ఈ సమస్య రావచ్చు. దీన్నే నల్లిపారస్ ప్రొలాప్స్ అంటారు.

మొత్తం మీద ఈ కండరపు తాళ్ళు పురుళ్ళు వల్ల కానీ, మెనోపాజ్ మార్పులవల్ల కానీ, పుట్టుకతో కానీ బలహీనపడి, సాగిపోయి ప్రొలాప్స్‌కి కారణం అవుతాయి.

**ప్రొలాప్స్ ఉండేవాళ్ళు ఏం బాధలతో వస్తారో చూద్దాం.**

80-90 శాతం అందరూ బహిష్టులు ముగిసిన తరువాతే డాక్టర్ని సంప్రదిస్తారు. గర్భసంచీ జారిందనేది ముఖ్యమయిన కంప్లయింట్. నడుంనొప్పి (ముఖ్యంగా నించున్నా, నడిచినా), నీరుడు పోసుకోవడం కష్టంగా ఉండటం, తెల్లబట్ట - ఒక్కోసారి ఎరుపుతో కలిసి అవటం, నడవడం కష్టంగా ఉండడం, మోషన్ అవడంలో ఇబ్బంది అనేవి మిగిలిన బాధలు.

పిల్లలు పుట్టకమునుపే గర్భాశయం జారిన స్త్రీలు కొంతమంది పిల్లలు లేరని వస్తారు. కాని, వీరిలో పిల్లలు లేకపోవడానికి వేరే కారణాలు ఎక్కువగా ఉంటాయి.

## నివారణ సాధ్యమే!

ప్రొలాప్స్‌రాకుండా చేసుకోవడం కొంతవరకూ సాధ్యమే. ఎలాగంటే -

పరిమిత సంఖ్యలో సంతానాన్ని కనడం, బిడ్డకూ బిడ్డకూ ఎడం ఉంచటం మంచిపద్ధతి. తగినంత ఎడం ఉండటంవల్ల డెలివరీ సమయంలో డేమేజీ అయి సాగిన సపోర్ట్సు మళ్ళీ మామూలు అవడానికి టైముంటుంది.

మూడు నెలలు బాలింతరాలికి ప్రత్యేక విశ్రాంతి నివ్వటంలో శాస్త్రీయమైన ప్రాతిపదిక ఇదే! ఆ తరువాత పాతకాలం స్త్రీలకి ఇంటి, వంటింటి పనుల్లో ఈ కండరాలకి సంబంధించిన వ్యాయామం చాలా ఉండేది.

ఇప్పుడు మోడరన్ వ్యవస్థలో అది లేదు. కాబట్టి బస్తి ప్రదేశానికి సంబంధించిన ప్రత్యేకమయిన ఎక్సర్‌సైజులు చెప్పి చేయించడం, ప్రొలాప్స్ రాకుండా కండరాల్లో బలం పెంచడానికి సాయం చెయ్యడమే పరిష్కారం (**సౌష్ఠవం** పుస్తకంలో ఆ వ్యాయామాలున్నాయి.)


**హైదరాబాద్‌లో**
**అభిసారిక**
**కౌన్సిలింగ్ సెంటర్**

సెక్సు సమస్యలు, శీఘ్రస్ఖలనం, సంతాన సమస్యలు, సందేహాలు ఉంటే..

**శ్రీ కృష్ణమాచారి** గారిని సంప్రదించి సలహాలు, సూచనలు, కౌన్సిలింగ్ పొందవచ్చు.

అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్
ప్లాట్ నెం. 79, AGI గ్లాస్ ఫ్యాక్టరీ రోడ్,
అవంతినగర్ (తోట), ఎర్రగడ్డ,
హైదరాబాదు
(అపాయింట్‌మెంట్ తీసుకుని రావాలి)
**సెల్ : 98482 37811**

**రిషి ఫార్మా ఆయుర్వేద ఔషధాలు మా వద్ద లభిస్తాయి.**


బహిష్టులు ముగియటం (మెనోపాజ్) ఎవరమూ తప్పించుకోలేం. అయితే డాక్టరు సలహా మేరకు హార్మోన్స్ వాడటం వల్ల, వ్యాయామం వల్ల ఈ సమస్యను కొంతవరకూ నివారించడం సాధ్యమే.

సరే, గర్భాశయం జారింది. ఇప్పుడేం చెయ్యాలి? మందులతో తగ్గుతుందా అని చాలామంది చాలా ఆశగా అడుగుతారు. మందులు లేవు!

అయితే కొంతమందిలో - ఉదా : 80 సం॥ పైబడిన వారిలోనూ, ప్రొలాప్స్ ఉన్నా గర్భిణీ వచ్చిన వారికీ, ఆపరేషన్ చేయించుకోవడానికి కొంతకాలం పడుతుందన్న వారికీ... రబ్బరురింగు (పెస్సరీ) అమర్చి కొంత తాత్కాలిక ఉపశమనం ఇవ్వడం జరుగుతుంది. రింగు ఎప్పుడు తీసేస్తే అప్పుడు కథ మామూలే. కొన్ని పరిస్థితులలో ఈ రకమయిన వైద్యం తప్పనిసరి.

ప్రొలాప్స్‌కి సరయిన వైద్యం ఆపరేషన్ మాత్రమే. ఈ ఆపరేషన్స్ అన్నీ ప్లాస్టిక్ ఆపరేషన్లు. అంటే చాలా ఓపిగ్గా, తీరుబడిగా, నేర్పుగా చేసి మామూలు స్థితి వచ్చేటట్టు చెయ్యాలి. అందుచేత బాగా అనుభవం ఉన్న సర్జన్ను చేస్తే రిపేరు బావుంటుంది.

ఒక్కోసారి సీనియర్స్ చేసినా కూడా మూత్రాశయానికీ, పురుష నాళానికి డేమేజీ అవుతుంటుంది. రిపేరు సరిగ్గా లేకపోతే బీజవాహిక కూడా జారవచ్చు. రిపేరు బాగుంటే వయస్సు మళ్ళిన వాళ్ళయినా మిగిలిన కాలం చాలా సుఖంగా గడప గలుగుతారు.

ఒకటి మాత్రం నిజం - గర్భాశయం జారట మనేది క్యాన్సర్ లాంటిది కాదు. ఏ కారణం చేతనయినా వైద్యం చేయించుకోలేక పోయినా ప్రాణాపాయం, ప్రాణభయం లేదు. బాధలకు సరిపెట్టుకో గలిగితే వారినలా బ్రతక నివ్వవచ్చు. వారిని భయపెట్టి బలవంతాన ఆపరేషన్ చేసే బాధ్యత తీసుకోవలసినంత పనిలేదు.



సెక్సును ఇప్పటికీ ఒక అశ్లీలమైన విషయంగా భావించటం వల్ల సెక్సుకు సంబంధించిన విషయాలను మనదేశంలో బహిరంగంగా చర్చించటం జరగటం లేదు. దీనివల్ల అజ్ఞానం, అపోహలు, భయాలు, అపరాధ భావం, ఆందోళన, కృంగిపోవటం, వివాహ విచ్ఛిత్తి, ఆత్మహత్యలు... వంటి అనేక సాంఘిక దురవస్థల విషవలయం ఏర్పడుతోంది.

యువత అశ్లీల సాహిత్యం వల్ల, అశ్లీల చిత్రాల వల్ల ప్రభావిత మవుతున్నారు. అదే సమయంలో నకిలీ సెక్సు స్పెషలిస్టుల ఘాతుకాలకు, స్వార్థానికి బలి అవుతున్నారు. ఇవేవీ జరగకుండా ఉండాలంటే సెక్సు పట్ల శాస్త్రీయమైన అవగాహన ఏర్పరుచుకోవటం ముఖ్యం. సెక్సు మానవ జీవితంలో అంతర్భాగం కనుక అనునిత్యం సెక్సుతో మానవజీవితం ముడిపడి ఉంది. కనుక ఈ విజ్ఞానం చాలా అవసరం. మనదేశంలో తరచు వినవచ్చే కొన్ని సెక్సు అపోహలు, మూఢ విశ్వాసాలనూ వాటికి సరైన జవాబులనూ ఇక్కడ పొందుపరుస్తున్నాను.

### కొన్ని
# సెక్సు సందేహాలకు జవాబులు

***అపోహ: భార్యాభర్తల బ్లడ్ గ్రూపులు వేర్వేరయితే వాళ్ళు పెళ్ళి చేసుకోకూడదు.***

తప్పు. మనుషులు ముఖ్యంగా 4 బ్లడ్ గ్రూపులకి చెందుతారు. A, B, O, AB అని. ఇందులో ఏ గ్రూపువారు, ఏ గ్రూపు వారినైనా పెళ్ళి చేసుకోవచ్చు.

అలాగే Rh అనే మరో రక్త వర్గ ముంది. ఇది కాస్త ముఖ్యమైనది. ప్రతి మనిషీ Rh పాజిటివ్ కాని, Rh-ve కాని అయి ఉంటాడు. Rh అనే ప్రోటీను ఉన్న వారిని Rh+ve అంటాం. వీరి రక్తం Rh ప్రోటీను లేనివారి (Rh-ve) రక్తంలో కలిస్తే వారిలో Rh వ్యతిరేక పదార్థాలు (Antibodies) ఏర్పడి ప్రమాదిస్తాయి.

Rh-ve వర్గానికి చెందిన స్త్రీ Rh+ve పురుషుడి వల్ల గర్భం ధరిస్తే Rh+ve బిడ్డలు పుట్టే అవకాశం ఎక్కువ ఉంటుంది. అలా Rh+ve పుట్టే తొలిబిడ్డకి ఏమీ కాదు కాని రెండవ Rh+ve బిడ్డకి ప్రమాదం కలగవచ్చు. అట్లా జరగకుండా తొలి ప్రసవం కాగానే ఒక ప్రత్యేకమైన యాంటీ Rh D యిమ్యునో గ్లోబ్యులిన్ ఇంజెక్షన్‌ని తల్లికి యిస్తే మలిబిడ్డకు కూడా ఏమీ హాని కలగదు.

కనుక భర్త Rh+ve, భార్య Rh-ve అయిన దంపతులు ఈ విషయంలో వైద్య సంరక్షణలో ఉంటే సరిపోతుంది. అంత మాత్రాన పెళ్ళి మానుకోనవసరం లేదు.

***అపోహ: వేసక్టమీ ఆపరేషను చేయించుకుంటే నపుంసకత్వం కలుగుతుంది.***

తప్పు: వేసక్టమీ వల్ల మనిషి స్వరూపం, స్వభావం, ఆకారం, వ్యక్తిత్వం, పుంసత్వం... ఏమీ మారవు. కామవాంఛలో కాని, కామోద్రేకంలో కాని, భావప్రాప్తి పొందటంలో కాని ఏ రకమైన భేదమూ రాదు. పైపెచ్చు చాలా సందర్భాల్లో వేసక్టమీ అనంతరం కామ జీవితం మెరుగవుతోంది.

నపుంసకత్వం అంగంలో ప్రవహించే రక్తపు రాశి తగ్గటం వల్ల ఏర్పడుతుంది తప్ప, వీర్యపు గొట్టాలని కత్తిరించటం (వేసక్టమీ) వల్ల కాదు.

***అపోహ: స్త్రీలు పురుషులకన్నా ఆలస్యంగా కామోద్రేకం పొందుతారు.***

కామోద్రేకమూ, కామ స్పందనలూ



పొందటానికి స్త్రీ పురుషులిద్దరికీ ఒకే సమయం పడుతుందనీ, స్త్రీలు ఆ విషయంలో వెనకబడి లేరనీ యిటీవల పరిశోధనలు చెపుతున్నాయి. ఎటొచ్చీ ఆమెకు సరైన కామ ప్రేరణ లభించాలి. మానసిక, సామాజిక, నైతిక భయాలూ, అడ్డంకులూ ఉండని పరిస్థితు లుండాలి. పురుషులకు అతి త్వరగా ఉద్రేకం కలిగించే శరీరావయవం శిశ్నశీర్షం. స్త్రీల విషయాలలో అది యోనిశీర్షం!

అయితే ఒకటుంది. పురుషుడు సెక్సుకి సంబంధించిన ఆలోచనలు వచ్చినంతనే ఉద్రిక్తుడు కాగలడు. స్త్రీ అలాకాదు. ఆమె లాలన (Caring) ఎక్కువ కోరుకుంటుంది.

***అపోహ: రతిలో ఆనందం ఎక్కువగా లభించాలంటే కన్యతో సంపర్కం జరపాలి.***

– తప్పు. ఇదొక పెద్ద దురభిప్రాయం. ప్రతి మగవాడూ తను కొనుక్కునే వస్తువు కొత్తదీ, తాజాదీ అయి ఉండాలని కోరు కుంటాడు. సెక్సుకి కూడా అదే రూలు వర్తింప జేస్తున్నాడు. (తనెలా ఉన్నా సరే!) కాని స్త్రీ “వస్తువు” కాదు కదా! ఆమె కూడా సాటి మనిషే, కనుక ప్రతి పురుషుడూ ప్రతి స్త్రీ తనతో సమానమైన వ్యక్తి అని గుర్తుంచు కోవాలి. ఆమె పట్ల ప్రేమ, శ్రద్ధాసక్తులు, అభిమానం కలిగి ఉంటూ, వాటిని వ్యక్తీకరిస్తూ ఉన్నట్లైతే మొత్తం మీద ఆమెతో లైంగికానుభవం ఆనందదాయకంగా ఉంటుంది.

కొత్తగా పెళ్ళయిన స్త్రీకి బెరుకు తగ్గి భర్తతో ప్రేమైక సంబంధాన్ని సుస్థిర పరచు కునేందుకూ, సెక్సులో ఆమె చొరవగా ప్రవర్తించేందుకూ కొంత సమయం పడుతుంది. అప్పుడు కాని ఆమె సెక్సులో పూర్తిగా కామోద్రేకాన్ని పొందటమూ, తాదాత్మ్యం పొందటమూ జరగవు. కన్యకి రత్యనుభవం ఏమీ ఉండనందున ఆమె సెక్సుని పెద్దగా ఆనందించలేదు. సెక్సనేది ‘యుగళగీతం’ లాంటిది. ఆమె కూడా మనస్ఫూర్తిగా పాలు పంచుకుంటేనే గాని అతను కూడా సెక్సుని పూర్తి ఆనందించలేడు.

***అపోహ: తొలిరతి స్త్రీకి బాధాకరంగా ఉంటుంది.***

– తొలి రతిలో కొంత మంది స్త్రీలకు మాత్రమే నొప్పి కలుగుతుంది. ఈ నొప్పి కన్నెపొర చిరగటం వల్ల కలుగుతుందని చాలా మంది అనుకుంటారు.

అది కొంత వరకూ నిజమే అయినా అదొక్కటే కారణం కాదు. అంగప్రవేశమూ, రతి ఎలా జరపాలో తెలియని అనుభవ రాహిత్యం వల్ల, జననాంగాల ఎనాటమీ గురించిన అజ్ఞానం వల్ల కూడా రతి నొప్పి కలుగుతుంది.

అలాగే రతి భయం వల్ల కూడా నొప్పి పుడుతుంది. ఎలా అంటే భయం వల్ల స్త్రీ తన యోని కండరాలను బిగపట్టే ప్రయత్నం చేస్తుంది. అందువల్ల యోని ద్వారం యిరుకై భర్త అంగప్రవేశ ప్రయత్నాలు ఆమెని బాధపెడతాయి. యిరువురికీ తగిన పరిజ్ఞానం ఉండి, రిలాక్స్‌డ్‌గా, నిర్భయంగా వర్తిస్తే తొలిరతి బాధాకరంగా ఉండదు.

***అపోహ : చిన్న రొమ్ములున్న స్త్రీలకు పాలు ఎక్కువ పడవు.***

– తప్పు. రొమ్ముల సైజుకీ పాలిచ్చే శక్తికీ సంబంధం లేదు. రొమ్ముల్లో పాలగ్రంథులు ఎక్కువగా ఉన్నాయా లేక కొవ్వు పదార్థం ఎక్కువగా ఉందా అనేదానిపైనా హార్మోనుల నిష్పత్తి, ఆరోగ్య పరిస్థితి, ఆహార పుష్టి మొ॥ పరిస్థితుల పైనా పాల ఉత్పత్తి ఆధార పడుతుంది.

***అపోహ : పాలిస్తున్న తల్లులకు గర్భం రాదు కనుక నిశ్చింతగా సెక్సులో పాల్గొనవచ్చు.***

– తప్పు. ఈ పొరపాటు అభిప్రాయంతో గర్భ నిరోధం విషయంలో అశ్రద్ధ వహించి చాలామంది అవాంఛిత గర్భాలు తెచ్చుకున్నారు. బిడ్డలకు పాలివ్వటం వల్ల స్త్రీలలో అండం విడుదల చాలా జాప్యమయ్యే మాట నిజమే. కాని పాలిచ్చే స్త్రీలకు అండం విడుదల ఎప్పుడు మొదలవుతుందో చెప్పటం కష్టం. కనుక పాల తల్లితో రతిలో పాల్గొనేటప్పుడు కూడా గర్భనిరోధక సాధనాలేమైనా వాడుకోవటం అవసరం.

***అపోహ : గర్భిణీ స్త్రీలు గ్రహణం రోజున కూరలు తరిగితే పెదవి చీలిన పిల్లలు పుడతారు.***

పొరపాటు, గ్రహణానికీ పిల్లలు అవకరాలతో పుట్టడానికీ సంబంధంలేదు. వాస్తవానికి పుట్టుకతో వచ్చే అవకరాలు గర్భిణీ స్త్రీలు పవర్‌ఫుల్ మందులు వాడటం వల్ల వస్తాయి. ఆఖరుకి ఏస్పిరిన్ వాడినా కూడా రావచ్చు. గర్భిణీ స్త్రీలు పొగతాగడం, ఆల్కహాలు సేవించడం, ఎక్స్‌రేలు తీయించుకోవటం వంటి పనులు చేసినా




అవకరాలతో పిల్లలు పుట్టవచ్చు

**అపోహ : రొమ్ములను మర్దనా ద్వారా, వ్యాయామాల ద్వారా, హార్మోను చికిత్స ద్వారా పెద్దవి చేయవచ్చు.**

సారీ! మర్దనా వల్ల రొమ్ములు పెద్దవి కావు. వ్యాయమాలు రొమ్ముల సైజుని పెద్దవి చెయ్యవు, కాని ఛాతీ కండరాలను పెంచుతాయి. కనుక రొమ్ములు ఎత్తుగా కనిపిస్తాయి. విచక్షణాయుతంగా హార్మోను చికిత్స చేస్తే కొందరికి రొమ్ములు పెద్దవవుతాయి. కాని, సైడ్ ఎఫెక్టులు తీవ్రంగా ఉంటాయి. కనుక ప్రకృతికి అడ్డుపడకుండా ఉండటమే మంచిది.

సరైన బ్రాసియర్ వాడటం ద్వారా రొమ్ములు వేల్లాడిపోకుండా కాపాడు కోవచ్చు.

**అపోహ: ఒక్కసారి రతి జరిపినంత మాత్రాన గర్భం రాదు. చాలాసార్లు రతి జరిపితేనే గర్భం వస్తుంది.**

తప్పు: స్త్రీ అండం విడుదల చేసే కాలంలో ఒక్క రతి జరిపినా గర్భం వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాదు బీజవాహికలో అంగం ప్రవేశపెట్టకుండా కేవలం పైపైనే రతిచేసి యోని ఉపరితలం మీదనే స్కలించినా గర్భం వచ్చే అవకాశం ఉంటుంది. ఎందుకంటే యోని రంధ్రం ద్వారా వీర్యకణాలు ఈదుకుంటూ పోయి గర్భాశయంలోకి చేరగలవు.

**అపోహ: కొంతమంది స్త్రీలలో కామ వాంఛ చాలా ఎక్కువగా ఉంటుంది. వారు కామినులు**

ఇది చాలా తరుచుగా వినవచ్చే అపోహ. ఈ అపోహ ఎవరిలో ఎక్కువగా ఉందను కుంటున్నారు? మగవాళ్ళలోనే!

పురుషుడితో పోలిస్తే స్త్రీలో కామవాంఛ తక్కువగానే ఉంటుంది. ఎందుకంటే స్త్రీలో కామవాంఛకు కారణమైన టెస్టోస్టిరాన్ హార్మోన్ చాలా తక్కువ మొత్తంలో ఉంటుంది.

నా ఉద్దేశ్యంలో స్త్రీలో కేవలం కామం కన్నా మాతృత్వ కాంక్షకే ప్రాధాన్యత ఎక్కువ ఉంటుంది. లైంగిక సంపర్కం పురుషుడికి లక్ష్యమూ, స్త్రీకి సాధనమూను! ఈ సాధనం ఆమె మాతృత్వ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉపయోగి స్తుంది.

**అపోహ: నిద్రలో యింద్రియం పడిపోవటం (స్వప్న స్ఖలనాలు) వల్ల మనుషులు బలహీనపడతారు.**

మగపిల్లలకి నిద్రలో వీర్యం పడిపోవడాన్ని స్వప్నస్ఖలనాలనీ, నిద్రా స్కలనాలనీ అంటారు. ఇంగ్లీషులో ''వెట్‌డ్రీమ్స్'' (nocturnal emissions) అంటారు. అలా నిద్రలో స్ఖలనం జరగటం ప్రకృతి ధర్మం. యువకుల్లో స్వప్న స్ఖలనాలు చాలా ఎక్కువగా ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ వాటి సంఖ్య తగ్గుకుంటూ వస్తుంది. అవసరానికి మించి అదనంగా ఉత్పత్తి అయిన వీర్యం నిద్రలో బయటకి వెళ్ళిపోతుంది. కనుక దీని విషయంలో ఆందోళన పడక్కర్లేదు.

సాధారణంగా నిద్రలో ఏదో కామ సంబంధమైన కల వచ్చి, ఆ తర్వాత స్ఖలనం అయిపోతుంది. ఒకోసారి కలలు రాకుండానే అయిపోతుంది. డ్రాయరు బిగుతుగా కట్టుకుని పడుకున్నందువల్ల కూడా స్వప్నస్ఖలనాలు కావచ్చును. ఎందువల్ల స్ఖలనాలు అయినప్పటికీ అవి శరీరానికి హాని కలిగించవు. బలహీనత కలిగించవు. ఆరోగ్యం క్షీణింప చెయ్యవు. అది కేవలం అపోహ మాత్రమే!


**శృంగారంలో**
**సుఖ సంతృప్తుల కోసం**
**"వైటెక్స్"**




వెల: 60 కేప్సూల్సు - రు. 360

**నిరూపించ బడిన కామవర్ధకాలు, బలవర్ధకాలు అశ్వగంధ, బల, కోకిలాక్ష, వానరి, శుద్ధ శిలాజిత్తు, గోక్షూర, జాతి ఫల నుండి తయారు చేయబడింది. స్త్రీ పురుషు లిద్దరూ వాడవచ్చు.**

Contains plant products with proven sexual betterment properties - Aswagandha, Bala, Kokilaksha, Vanari, Shudda Shilajatu, Gokshura, Jatiphal. etc. Good for both men and women. Energising & invigorating tonic.

**పోస్టు ద్వారా పొందవచ్చును. కావలసిన వారు మందు ఖరీదు ఎం.ఓ. చేస్తే పోస్టుఖర్చులకు విపిపిగా పంపుతాము.**

RISHI PHARMA

**RISHI PHARMA, 40, Indl. Estate, Samalkot. 533440 • 0884-2327454**

# సంతాన లేమి : అపోహలు, అనుమానాలు

**సంతానం లేని దంపతుల మనసు పరిపరివిధాల పోతూంటుంది. సంతానం ఎందుకు కలగటం లేదనే విషయంపై ఎన్నో అనుమానాలు, అపోహలు కలుగుతూంటాయి. దానికి తోడు కొందరికి మూఢ నమ్మకాలు కూడా ఉంటున్నాయి. అలాంటి కొన్ని అపోహలు, అనుమానాలు నివృత్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాం!**



**అపోహ : బహిష్టులో కడుపు నొప్పి వచ్చే స్త్రీలకు పిల్లలు పుట్టరు!**

**వాస్తవం** : బహిష్టులో కడుపునొప్పి ప్రారంభం నుంచీ ఉన్నవారికి కడుపునొప్పి శుభలక్షణమే. అండం చక్కగా విడుదలవుతున్న విషయాన్ని ఋతు శూల సూచిస్తుంది.

అయితే ఋతుస్రావంతో పాటు దినదినం అధికయ్యే కడుపునొప్పి (బహిష్టు అయినన్ని దినాలూ ఉంటుంది) – దానికి తోడు రతిలో నొప్పి కలిసి ఉంటే అది ఎండోమెట్రియోసిస్ అనే వ్యాధి అయ్యే అవకాశముంది. ఎండోమెట్రియోసిస్ ఉన్నవారికి సంతానం కలగడం లేటవుతుంది. వారికి కూడా తగు వైద్యం ద్వారా తప్పక సంతానం కలుగుతుంది.

**అపోహ : అపక్రమ బహిష్టులయ్యే స్త్రీలకు పిల్లలు పుట్టరు.**

**వాస్తవం** : 28–30 రోజులకొకసారి కాకుండా అంతకు 4–5 రోజులు అటూ యిటుగా బహిష్టయ్యే స్త్రీలు అపక్రమంగా బహిష్టవుతున్నట్టు భావించ కూడదు. ఆపాటి తేడా అభ్యంతరం లేదు. 35–40 రోజులకొకసారి క్రమం తప్పకుండా బహిష్టయ్యే స్త్రీలకి కూడా సంతానం సులువుగానే కలుగుతుంది. సుమారు 45 రోజుల పైబడి, 2 నెలలు, 3 నెలలు ... 4 నెలలు... ఇలా ఎక్కువ గ్యాప్‌తో బహిష్టులవుతూంటే అండోత్పత్తికి సంబంధించిన హార్మోన్‌లలో దోషాలున్నాయని అర్థం. అలాంటి స్త్రీలకి హార్మోను చికిత్స చేస్తే పిల్లలు పుడతారు. అసలు రజస్వలే అవని స్త్రీలలో మాత్రం ఎక్కువ మందికి సంతానం కలిగే అవకాశ ముండదు.

**అభిప్రాయం 1 : భార్యాభర్తల బ్లడ్‌గ్రూప్స్ వేరయితే పిల్లలు పుట్టరు.**

**అభిప్రాయం 2 : భార్యాభర్త లిద్దరిదీ ఒకే బ్లడ్‌గ్రూప్ అవకూడదు.**

**వాస్తవం** : రెండూ తప్పే. బ్లడ్ గ్రూప్స్ వేరయినా, ఒకటే అయినా గర్భం వస్తుంది.

**అపోహ : "రతి అనంతరం భార్య యోనినుండి వీర్యం బయటకి వచ్చేస్తోంది. అందుకే సంతానం కలగటం లేదు".**

**వాస్తవం** : వీర్యం స్త్రీ శరీరం లోపలికి పోదు. బయటకి కారి వచ్చేయాల్సిందే. ఎటొచ్చీ ఆలోపే వీర్యంలోని వీర్యకణాలు వేగంగా ఈదుకుంటూ స్త్రీ గర్భసంచిలోకి ప్రవేశిస్తాయి. వీర్యకణాలు కంటికి కనిపించవు కనుక అవి వెళ్ళిన సంగతి మనకు తెలీదు. యోని బయట కాకుండా వీర్యం స్త్రీ బీజవాహిక (యోనిమార్గం)లో విడుదల చేయబడితే చాలు అదే ముఖ్యం.

అయితే గర్భసంచి వెనక్కి వాలి (రిట్రోవెర్షన్) ఉన్న స్త్రీలకి బీజవాహికలో గర్భాశయకంఠం ఉండే కోణం వీర్యకణాలు వేగంగా లోనికి పోవడానికి అనుకూలంగా ఉండదని, కాబట్టి



అటువంటి స్త్రీ రత్యనంతరం పటంలో చూపిన మాదిరిగా పడుకుని ఉంటే తేలిగ్గా గర్భం వస్తుందనే అభిప్రాయముంది.

**అపోహ : దేవతలకి దేవుళ్ళకి మొక్కుకుంటే పిల్లలు పుడతారు.**

**వాస్తవం :** దైవభక్తి, దేవుడి మీద, దేవత మీద విశ్వాసం పాజిటివ్ దృక్పథాన్ని కలిగించడంలో దోహదం చేస్తుంది. మనసులోని ఆందోళనని అనుమానాలని పటాపంచలు చేసి సంతానం కలుగుతుందనే విశ్వాసాన్ని, మానసిక ప్రశాంతతనీ, కలిగించడంలో సఫలమైతే, 'మానసిక వత్తిడి కారణంగా గర్భధారణ లేటయిన' వారికి దైవప్రార్థన ఫలిస్తుంది. వైద్య చికిత్స, శస్త్ర చికిత్స అవసరమైన కేసులకి ఏ పూజలూ, వ్రతాలూ, బలులూ చికిత్స చేయవు.

**అపోహ : వీర్యం పలచనైతే పిల్లలు పుట్టరు. పిల్లలు కలగాలంటే వీర్యం చిక్కగా ఉండాలి.**

**వాస్తవం :** ఇదొక పెద్ద అపోహ. దీని ఫలితంగా అనేకమంది పురుషు మానసిక చింతకి గురౌతున్నారు. నిజానికి పలుచని వీర్యం కన్న చిక్కని వీర్యమే సంతానం కలగడానికి ప్రతిబంధకమని చెప్పాలి. (ఆ వీర్యం చిక్కగా విడుదలైన కొద్ది నిమిషాలకి కరిగి పల్చబడని పక్షంలో!) చిక్కని వీర్యంలోని వీర్యకణాలు శ్లేష్మంలో ఈగల్లా చురుగ్గా కదల్లేని పరిస్థితిలో ఉంటాయి.

**అపోహ : సంతానం కలగకపోవడం, ఆలస్యంగా కలగడం అనేవి వంశపారం పర్యంగా వస్తాయి.**

**వాస్తవం :** గర్భం కలగకపోవడానికి గల కారణాల్లో చాలా మటుక్కి వంశపారంపర్యమైనవి కావు. ఇంట్లోవాళ్ళు కొందరికి (రక్త సంబంధీకులకి) గతంలో ఆలస్యంగా గర్భం వచ్చినంత మాత్రాన అదే మీకూ వర్తిస్తుందనుకో కూడదు.

**అపోహ : ప్రతిరోజూ సెక్సులో పాల్గొనకపోతే గర్భం రాదు.**

**అపోహ : రోజూ పాల్గొంటే గర్భం రాదు.**

**అపోహ : అండం విడుదలైన రోజే సెక్సులో పాల్గొనాలి. లేనిచో గర్భం రాదు.**

**వాస్తవం :** ఈ మూడు అపోహలే! అండం విడుదలకు దగ్గర చేసి రతిలో పాల్గొంటే గర్భం వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయి నిజమే! కాని అండం విడుదలనాడే కలవాల్సిన పనిలేదు. వీర్యకణాల సాఫల్యశక్తి సగటున 48 నుంచి 72 గం. వరకూ అత్యధికంగా ఉంటుంది. కాబట్టి ఆ వ్యవధిలో పాల్గొంటూ ఉంటే సరిపోతుంది. వీర్యకణాల పరిపక్వతకు (మెచురేషన్‌కు) సుమారు 48 గం. కాలం పడుతుంది. కనుక స్ఖలనానికీ స్ఖలనానికీ మధ్య కనీసం 48 గం.ల విరామం ఉంటే మంచిది.

**అపోహ : స్త్రీకి ఒకనెల కుడి అండ కోశం నుంచి, మరుసటి నెల ఎడమ అండకోశం నుంచి అండం విడుదలవు తుంది.**

**వాస్తవం :** స్త్రీలో ప్రతినెలా ఏదో ఒక అండకోశమే అండం విడుదల చేసే మాట నిజమే అయినా ఖచ్చితంగా ఒకనెల ఎడమ, ఒకనెల కుడి


**సంతానం కలగని పురుషుల కోసం...**




పురుషుల్లో వీర్యకణాల సంఖ్య, మొటిలిటీ, మార్ఫాలజీ మెరుగుపరిచి, సాఫల్యతా లోపాన్ని సరిచేసేందుకు సాటిలేని ఔషధం!

## VITOPHER-n

వెల: 1 నెల కోర్సు రు. 450, 3 **నెలల కోర్సు రు.1200**

1. *వీర్యకణాల సంఖ్య, చురుకుదనం తక్కువ ఉన్నా; వికృత కణాలు (నిర్మాణంలో దోషాలున్నవి) ఎక్కువ ఉన్నా వైటోఫెర్-ఎన్ సమర్థ వంతంగా మెరుగుపరుస్తుంది.*
2. *కణాల సంఖ్య, కదలిక బాగా తక్కువ ఉంటే వైటోఫెర్-ఎన్‌తో పాటు మరికొన్ని మందులు వాడాలి.*
3. *వెరికోసీల్ వంటి సమస్యలుంటే ముందుగా వాటికి చికిత్స జరగాలి. సెర్టోలైసెల్ఓన్లీసిండ్రోమ్ లాంటివి ఉంటే ఇదేకాదు, ఏ మందూ పనిచేయదు.*
4. *హైపోగొనాడిజమ్ వంటి కేసుల్లో పరిస్థితి ఆశాజనకంగా ఉంటే హార్మోనులతో పాటు దీనినీ వాడిస్తే ఫలితం ఉంటుంది.*
5. *పురుషుల సంతాన లేమి విషయమై ఉచిత సలహా, సంప్రదింపులకై* ***మీ పరీక్షల రిపోర్టులు జిరాక్స్ చేసి పంపండి (వీర్య పరీక్ష, హార్మోన్ టెస్టులు, స్కానింగ్/డాప్లర్ పరీక్ష వగైరా రిపోర్టుల్లో ఏవి ఉంటే అవి). ఈ వెనుక పేజిలోని ఫారం నింపి, కత్తిరించి పంపండి.***

సెల్: **92466 94228**

(సా॥ 6.00 నుంచి 10.00 వరకు)

'వైటోఫెర్-ఎన్' రిషిఫార్మా డీలర్ల వద్ద లభిస్తుంది. లేదా పోస్టు / కొరియర్ ద్వారా పొందవచ్చు.

***RISHI PHARMA***
***40 Indl. Estate, SAMALKOT 533 440***

అండకోశాల నుంచి అండోత్పత్తి జరగదు. కొన్నిసార్లు వరసగా ఒకవేపు అండకోశమే అండోత్పత్తి చేయవచ్చు. ఏ నెల ఏ అండకోశం అండం విడుదల చేస్తుందో చెప్పలేము.

**అపోహ : పరిపూర్ణ ఆరోగ్యవంతుని వీర్యంలో వీర్యకణాల సంఖ్య స్థిరంగా ఉంటుంది. (ఎప్పుడు టెస్టు చేసినా ఒకే రిజల్టు రావాలి!)**

**వాస్తవం :** ఆరోగ్యవంతునిలో కూడా వీర్యంలోని కణాల సంఖ్యలోనూ, కదలికలోనూ వైవిధ్యం ఉంటుంది. ఏ రెండు వీర్యపరీక్షలూ ఒకలా ఉండవు.

**అపోహ : సెక్సులో చాలా హుషారుగా ఉండే వాళ్ళకి, సెక్సు సమస్యలు లేనివాళ్ళకి వీర్యకణాలలో లోపాలుండవు. వీర్యంలో దోషాలుండవు.**

**వాస్తవం :** సెక్సులో పెర్ఫామెన్సుకీ వీర్యంలో దోషాలకీ సంబంధం లేదు. సెక్సు పహిల్వాన్‌కి కూడా వీర్యదోషాలుండి పిల్లలు పుట్టకపోవచ్చు. నపుంసకుని వీర్యంలోకూడా చటుక్కున గర్భం తెప్పించేంత సాఫల్యశక్తి ఉండొచ్చు.

**అపోహ : వీర్యంలో కణాలు లేకపోతే (అజూస్పెర్మియా) నపుంసకత్వానికి చిహ్నం.**

**వాస్తవం :** నో, ఈ రెండింటికీ సంబంధం లేదు. వీర్యంలో లోపాలున్నందువల్ల ఏ సెక్సు సమస్యలూ, లోపాలూ రావు.

**అపోహ : హస్తప్రయోగం ద్వారా అధికంగా వీర్యనష్టం కలిగిన వారికి పిల్లలు పుట్టరు.**

**వాస్తవం :** హస్తప్రయోగానికి వీర్య లోపాలకీ సంబంధం లేదు. ఎంత హస్తప్రయోగం చేసినా పిల్లలు పుట్టించే శక్తి తరిగిపోదు. ఒకవేళ వీర్యలోపాలుంటే దానికి కారణాలు వేరు! ★

---


మీరు చదివేరా?

## సెక్స్ ఎడ్యుకేషన్

ఒక్కొక్కటి రు. 10



**1,2,3,4 భాగాలు అయిపోయినవి.**

**5వ భాగం:** పురుషుల ఆరోగ్యం: బీజాలు, బీజకోసం, మూత్రద్వారం, అంగపూర్వచర్మం, వరిబీజం, హెర్నియా (గిలక) వెరికోసీలు (బీజాల్లో నరాలు సాగడం), బీజకోశం మీద కంతులు ప్రొస్టేటు గ్రంథి సమస్యలు, వేసక్టమీ గురించి అనేక వివరాలు.

**6వ భాగం:** శీఘ్రస్ఖలనాన్ని జయించే పద్ధతులు

**7వ భాగం:** పద్మశ్రీ రచించిన 'నాగరసర్వస్వమ్' సంస్కృత కామశాస్త్ర గ్రంథానికి చక్కని తెనుగు వ్యాఖ్యానం 'నాగరిక దాంపత్యం'.

**8,9 భాగాలు:** సుప్రసిద్ధ 'ప్రణయకళ' గ్రంథం- పాత, కొత్త అన్ని దాంపత్యాలలోనూ కొత్త ప్రణయ దీపికల వెలుగులు నింపే గ్రంథం.

**10 వ భాగం:** సెక్సు సమస్యలు, వాటికి కారణాలు, వివిధ మానసిక సెక్సు సమస్యలు- నపుంసకత్వానికి చికిత్సలు-సెక్సులో స్త్రీలు చురుగ్గా పాల్గొనేందుకు సూచనలు- హస్తప్రయోగం మంచి చెడ్డలు.

**11 వ భాగం:** సెక్స్ ఎడ్యుకేషన్ అంటే ఏమిటి? తల్లిదండ్రులకి సెక్స్ ఎడ్యుకేషన్-టీచర్ల, తల్లిదండ్రుల పాత్ర-చిన్నపిల్లల్లో, యువతలో సెక్స్ ప్రవర్తన-అశ్లీలత వల్ల ప్రమాదాలు, స్త్రీ పురుషుల్లో కామవాంఛలో తేడాలు-మలద్వార రతి మంచిదేనా?- సెక్స్ థెరపీ అంటే ఏమిటి? వగైరా.

**12 వ భాగం:** స్త్రీలు బహిస్టు అవడానికి కారణాల నుంచి అనేక రకాల బహిష్టు సమస్యలకి కారణాలు, చికిత్సలు

**14,15 భాగాలు:** 1960 ల నుంచి రాష్ట్రంలో లక్షకి పైగా కాపీలు అమ్ముడయిన 'కామశిల్పం' గ్రంథం. శీఘ్రస్ఖలనాన్ని (త్వరగా అవుటయి పోవడం) జయించే విధానం (15వ భాగం అయిపోయింది)

**16 వ భాగం:** బి.పి.షుగరు, కేన్సరు చికిత్స వంటివి సెక్సుపై చూపే ప్రభావం, వాటికి చికిత్స, స్తంభన సమస్యలకి డయాగ్నసిస్, స్ఖలనం కాకపోవడానికి కారణాలు, అంగం వంకర- నొప్పి, గర్భాశయం జారడం, రతి అసాధ్యమయ్యే స్త్రీలు, స్థూలకాయులకు రతి భంగిమలు, బహిష్టు సమయంలో సెక్సు మొ॥

**17 వ భాగం:** కొత్త దంపతులకి సలహాలు, గర్భం రాకుండా వాయిదా వేసే పద్ధతులు,

**18 వ భాగం:** జననాంగాలకు సోకే వ్యాధులు, చికిత్సలు (సుమారు 36 చిత్రపటాలు, ఫోటోలతో)

**19 వ భాగం: దాంపత్య రహస్యం** (సంక్షిప్తం)

**20 వ భాగం: లైంగిక విజ్ఞానం**

**21 వ భాగం:** 22 సెక్సు విజ్ఞానవ్యాసాలు

**22 వ భాగం:** 18 సెక్సు విజ్ఞానవ్యాసాలు

**23 వ భాగం:** కిడ్నీస్టోన్స్, వాటికి చికిత్సలు, పురుషాంగ కేన్సర్లు - అంగ స్తంభన చల్లారకపోతే ప్రమాదం మొ॥ అంశాలు.

**24 వ భాగం:** సంతానం లేనివారికోసం

**25 వ భాగం:** గర్భం వచ్చేక జాగ్రత్తలు

ABHISARIKA, 40, Industrial Estate, Samalkot - 533 440.
✆ 0884-2327454



# పరిమళోద్యానం

7

*(1394-1433 సం॥ల, మధ్య అరబ్బుల్లో మహా పండితుడగు షెయిక్ నెఫ్‌జవీ వ్రాసిన కామశాస్త్ర గ్రంథమిది. అరబ్బుల కిది ప్రమాణం. అభిసారిక పాఠకులకోసం దీనిని సెప్టెంబరు 2012 నుండి సీరియల్‌గా ప్రచురిస్తున్నాం. ॥సం.)*

"దేవుడిపేర, ఆయన ఆశీస్సు ప్రవక్తకు లభించుగాక!" అని అనుకుంటూ సుల్తాన్ ఒక్కొక్కరి భుజమూ ఎక్కుతూ "కాస్సేపు ఓపిక పట్టండి. నేను గెలిచానా? మీకు గొప్ప పారితోషికం యిస్తాను!" అంటూ ఒక్కొక్కరి చెవిలోనూ ఊదుతూ చివరికి ఓమర్ దగ్గరకు వచ్చాడు.

"ఒక్కక్షణం ఓపికపట్టు ఓమర్! నిన్ను నా అంతరంగిక మిత్రుని చేసుకుంటాను. ప్రాణం పోయినాసరే ఉన్నచోటునుండి కదలకు!" అంటూ అతని భుజాలమీంచి ఎక్కి గోడపై అంచు పట్టుకున్నాడు.

"అమ్మయ్య! దొరికింది దీని అంతు! భగవంతుని దయా, ఆశీస్సు లభించుగాక!" అంటూ జాగ్రత్తగా ఎగబ్రాకి, ఎలాగో కాళ్ళను గోడమీద వేసి, పైకెక్కి ఉపరితలం మీద నిలబడగలిగాడు.

"ఈసారి మీరు ఒక్కొక్కరూ క్రిందికి దిగిపోండి!' అని ఆజ్ఞాపించాడాయన!

ఒకరి భుజాల మీంచి ఒకడు ఒకరి తర్వాత ఒకడు దిగుతూ సుల్తాన్ అపూర్వ మేధాసంపదను అభినందించుకున్నారు.

ఈలోగా ఆ సుల్తాన్ ఆ గోడమీంచి దిగేమార్గంకోసం అన్వేషించాడు. ఏదీ కనిపించలేదు. కనుక తాను ఎక్కినచోటనే తన తలపాగా ముడిపెట్టి మిగతా దానిని త్రాడుగా వ్రేల్లాడదీసి, దాని సహాయంతో ఆ యింటి పెరటిలో దిగాడు. ఆ తర్వాత ఆ యింటిలోకి దారి ఎక్కడనుంచి ఉందా అని పెరటినంతా గాలించటం ప్రారంభించాడు. ఒకచిన్న ద్వారం కనిపించింది. అది ఆ యింటిగోడమధ్యనే ఉంది. కాని, దానికి పెద్దతాళంకప్ప ఒకటి బిగించిఉంది. కనుక ఆ యింట్లో ఎవరో ఉండిఉంటారు! ఆయనకి తాళంకప్ప అవరోధాన్ని కల్పించిందనే చెప్పాలి. ఆ తాళం బ్రద్దలు కొట్టాలన్నా సాధ్యమయ్యే పనికాదు.

'చాలా చిక్కుల్లోపడ్డానే" అనుకున్నాడు సుల్తాన్. 'అయినా భగవంతుడి దయ! నాకు ఈ రాజ్యంపై సర్వాధికారాన్నీ, దాన్ని నిలుపుకునే భుజబలాన్నీ, ఇక్కడకు వచ్చే ఉపాయాన్నీ కల్పించిన భగవంతుడు నేను బయటకు పోవటానికి గుమ్మం చూపించకుండా నాకా అవకాశాన్ని కల్పించకుండా పోతాడా?" అనుకున్నాడు.

ఏమయితే అవుతుందని ధైర్యంచేసి ఆ యింట్లో ఎన్ని గదులున్నాయో అని ఒక దానివెనుక ఒకటి లెక్కపెట్టటం ప్రారంభించాడు. మొత్తం పదిహేడు గదులున్నాయి. ఒక్కొక్క గది ఒక్కొక్క

అనువాదం:
**కీ.శే. రాంషా**

విధంగా అలంకరింపబడి ఉంది. రంగు రంగుల వెల్వెట్ తెరలు ప్రతీగదికి వ్రేల్లాడుతున్నాయి.

ఇలాగే ఇంకా వెదుకుతూ వుండగా ఏడు మెట్లున్న చిన్న మిద్దెలాంటి ప్రదేశాన్ని చూశాడు. చెవియొగ్గి విన్నాడు. లోపలినుంచి పెద్దకోలాహలం వినిపిస్తోంది. ''చూశావా, దేవుని దయ లభిస్తోంది! నాప్రయత్నం ఫలిస్తోంది! ఇక్కడ నుంచి క్షేమంగా బయటపడే ఉపాయాన్ని కూడా భగవంతుడే చెప్తాడు!" అనుకుంటూ మొదటిమెట్టు ఎక్కాడు.

"దయార్ద్రహృదయుడైన ఆ భగవంతుని దయ!'' అనుకుంటూ మొదటి మెట్టు ఎక్కాడు. ఎక్కి మిగతా మెట్లకేసి నిదానంగా చూశాడు. నలుపు, ఎరుపు, తెలుపు, పసుపు, ఆకుపచ్చ మున్నగు వన్నెవన్నెలతో నిండిన పాలరాతి మెట్లవి!

రెండవ మెట్టు ఎక్కుతూ "భగవంతుని సహాయంవల్ల విజయం దగ్గర పడుతోంది!" అనుకున్నాడు.

నాల్గవ మెట్టు ఎక్కుతూ "సమస్త సృష్టికీ మూలకారకుడైన భగవంతుని విజయాన్ని ప్రార్ధిస్తున్నాను" అనుకున్నాడు.

మహ్మద్ ప్రవక్త నామస్మరణ చేసుకుంటూ ఐదు, ఆరు, ఏడు మెట్లను కూడా ఎక్కేశాడు. (భగవంతుడి దయ, మోక్షమూ ఆయనకు లభించుగాక!) అక్కడ ఎర్ర సిల్కుతెర అడ్డంగా ఉంది. బంగారపు జలతారుతో అందమైన పువ్వులు వేసిన తెరఅది! ఆ తెరను కొద్దిగా తొలగించి లోపల దేదీప్యమానంగా వెలుగుతున్న గదిని చూశాడు. బంగారపు ప్రమిదల్లో కొవ్వొత్తులు వెలిగించి ఉన్నాయి. చిలవలూ పలవలూ చెక్కిన దీపస్తంభాలపై ఈ ప్రమిదల్ని ఉంచారు. కస్తూరి కలిపిన నీళ్ళతో ఆ గదికి కలాపి జల్లారు.



అందమైన తివాచీలమధ్య సేఫ్రా (తోలుగుడ్డ) పఱచి ఉంది. దానిచుట్టూ కుషన్లు ఉన్నాయి. సేఫ్రాపై పళ్ళూ, రకరకాల తినుబండారాలూ ఉన్నాయి. (ముస్లింలు టేబిల్ మీల్సు తీసుకోరు. సేఫ్రా అనే తోలుగుడ్డ పఱచి దానిపై ఆహారపదార్థాలు పెట్టుకుని, బాలీశులకు జార్లపడి పడుకుని కులాసాగా తినటం వాళ్ళకి అలవాటు).

ఆ గదిలోని సామానులు యిత్తడివి. వాటిని చూస్తుంటే కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్నాయి. నిజానికి అన్నిరకాల అలంకరాలతోను ఆ గది ఒప్పారుతోంది.

సుల్తాన్ పరిశీలనగా చూశాడు. ఆ సేఫ్రాకు నాల్గువైపులా అచ్చు ఆ చందమామలాంటి పన్నెండుగురు యువతులు, ఏడుగురు స్త్రీలూ ఉన్నారు. వారి అందచందాలను చూసి ముగ్ధుడయ్యాడు సుల్తాన్. అలాగే మరో ఏడుగురు

ముష్కరులున్నారు. వారిని చూడగానే ఆశ్చర్యం వేసింది సుల్తాన్‌కు. ఇంతలో ఒక స్త్రీ అచ్చు అప్సరసలా ఉన్న స్త్రీ ఒకామె కనిపించింది. మచ్చలేని అందం ఆమెది: నల్లని కళ్ళు, కోలబుగ్గలు, సన్నని వయ్యారపు నడుము! ఎంతో అందంగా ఉంది. ఆమెను చూసేసరికి ఒక్కసారి ఎలాంటివాడి హృదయమైనా వలపుతో పులకరించిపోతుంది.

ఆ సుల్తాన్ కూడా మానవమాత్రుడే కదా! ఆ అందాన్ని కనురెప్ప వాల్చకుండా తేరిపార జూసి కొంతసేపు స్తబ్ధుడయ్యాడు. ఆ తర్వాత తేరుకుని "భగవంతుడా, ఇక్కడనుంచి వెళ్ళిపోవటం ఎలాగ? ఓ నా హృదయమా, ప్రేమకు బానిసవు కాకు!" అని ప్రార్థించాడు! హెచ్చరించుకున్నాడు.

ఆ తర్వాత, అతి కష్టంమీద తన దృష్టి మరల్చి సోఫా ముందు కూర్చున్న వాళ్ళవైపు చూశాడు. వాళ్ళచేతుల్లో ఎర్రని ద్రాక్షాసవంతో నిండిన గ్లాసులున్నాయి. తినటం, త్రాగటమే వాళ్ళ పని. అప్పటికే త్రాగుడు మైకం వాళ్ళకు తల చివరి దాకా ఎక్కిందని తెలుస్తూనే వుంది.

ఈ పరిస్థితినుండి ఎలా బయట పడటమా అని సుల్తాన్ ఆలోచిస్తున్న సమయంలో ఒకామె రెండవ ఆమెను పేరుపెట్టి పిలిచి, "ఫలానా ఓవిడా! రెండు క్రొవ్వొత్తులు వెలిగించు, పోయి పడుకుందాం. నిద్ర నాకు ముంచుకొచ్చేస్తూంది. రా, ఆప్రక్క గదిలోకి పోయి పడుకుందాం!" అని చెప్పింది.

వాళ్ళిద్దరూ లేచి తెర తొలగించి బైటకు రావటం చూసి, సుల్తాన్ దాకున్నాడు. వాళ్ళిద్దరూ ఆ పక్కగదిలోకి ప్రవేశించి, మళ్ళీ బైటకొచ్చి ఆడవాళ్ళ అవసరం తీర్చుకునే నిమిత్తం గోడవారకెళ్ళి యిటూ అటూచూసి, కూర్చుని చక్కా వచ్చేలోగా ఆ సుల్తాన్ వాళ్ళ గదిలోకి ప్రవేశించి, అలమారులో దూరి, యిరుక్కున్నాడు.

ఇంతలో వాళ్ళిద్దరూ తిరిగి వచ్చి, గది తలుపులు బిగించు కున్నారు. వాళ్ళు కూడా చిత్తుగా త్రాగిఉన్నారేమో వళ్ళూ పై తెలియనట్టున్నారు. మంచి చెడ్డల వివేకం వాళ్ళకు లేదు. ఆ యిద్దరూ ఆ గదిలో పూర్తిగా గుడ్డలు విప్పుకుని, ఒకే మంచంపై పడుకుని ఒకరిపై ఒకరు పొర్లాడటం ప్రారంభించారు. స్త్రీ పురుషు లిద్దరూ ప్రేమతో ఏంచేస్తారో అదే యిద్దరు స్త్రీలు ఒకరి యందొకరు చేసుకోవటం సుల్తాన్‌కి విడ్డూరంగా కనిపించింది. దానికి తోడు దీపం కూడాను!

"ఓమర్ చెప్పింది నిజమే. ఇది దురదృష్ట గృహం. వ్యభిచారానికి నిలయం యిది" అనుకున్నాడు సుల్తాన్.

ఆ ఆడవాళ్ళు యిద్దరూ నిద్రపోగానే సుల్తాన్ జాగ్రత్తగా అలమారులోంచి బయటికి వచ్చి దీపం ఆర్పేసి, తాను బట్టలు పూర్తిగా విప్పివేసుకుని వాళ్ళిద్దరి మధ్య పడుకున్నాడు. వాళ్ళిద్దరూ మాట్లాడుకుంటున్నప్పుడు సుల్తాన్ సంభాషణ జాగ్రత్తగా విన్నాడు గనుక వాళ్ళపేర్లు జాగ్రత్తగా జ్ఞాపకం వుంచుకున్నాడు. అందులో ఒకదాని పేరు చెప్పి "ఏమేవ్! ఒడా తాళంచెవులు ఎక్కడ పెట్టావ్" అన్నాడు మెల్లగా.

"నిద్రపోవే లం...కానా-తాళాలు అక్కడే వున్నాయ్" అంది ఆవిడ.

"ఆ భగవంతుడికి లేని శక్తి, బలమూ యింకెక్కడా వుండవు" అనుకున్నాడు సుల్తాన్.

తాళాలు దొరికితేకాని అతడికి దారిలేదు, కనుక మళ్ళీ దాన్ని గుంజి వాటి సంగతి అడగాలనుకున్నాడు.

"తెల్లారుతోంది లేవే. అప్పుడే పొద్దెక్కేసింది. తలుపులు తియ్యాలిగా? తాళాలు ఎక్కడున్నాయో చెప్పు!" అని మళ్ళీ అడిగాడు సుల్తాన్.

"నీ మొహం మండిపోను చంపేస్తున్నావ్, పడుకోవే మొద్దురాచ్చిప్పా! తెల్లారనీ," ఇదీ జవాబు.

ఆ దయామయుడైన దేవుడులో లేని బలమూ, శక్తీ లేవు, దేవుని భయం లేకపోతే దీని గుండెల్లోకంటా కత్తితో పొడిచేవాడిని అనుకున్నాడు సుల్తాన్. ఆ తరువాత మళ్ళీ పిలవడం ప్రారంభించాడు. "ఏమేవ్-ఒసేయ్ నిన్నే," అంటూ ఒకటే గోల.

"ఏమిటి ఏంకావాలి!" అంది, కళ్ళు మూసుకునే విసుక్కుంటూ.

"అబ్బా! నా ప్రాణాలు కొరికేస్తున్నావే. ఆ తాళాలు ఎక్కడు న్నాయో చెప్పగూడదూ? చెప్పూ! నిన్నే!" అన్నాడు సుల్తాన్.



"ఓరి మొగడా! దురదేస్తున్నట్లుంది పోయి చేయించుకో! ఒక్క రాత్రి లేకపోతే వుండలేవా? చూడు ఆ మంత్రిగారి కోడలు మన నాయకుడు ఎంతకాలం నుంచి బ్రతిమాలుతున్నా వప్పుకోవడం లేదు. ఆరు నెలలనుంచి కాళ్ళా వ్రేళ్ళా పడుతున్నా ససేమిరా పొమ్మంటూంది. ఆడదంటే అదీ! "ఆ తాళాలు మన నాయకుని జేబులో వున్నాయ్. పోయి తాళాలు యిమ్మని అడక్కు. నీ అంగం యిమ్మని అడుగు. తాళాలు మరిచిపోయిందానివి ఆయన పేరు మాత్రం మర్చిపోవూ? దొరేరామ్! తెలిసిందా:"

సుల్తాన్ యింక మాట్లాడలేదు. ఏంచెయ్యాలో అతనికిప్పుడు అర్థమైంది. మళ్ళీ ఆ స్త్రీ కాస్త గుర్రుకొట్టేవరకూ ఆగాడు. జాగ్రత్తగా లేచి వెళ్ళి, అది విడిచిపెట్టేసిన బట్టలన్నీ తొడుక్కుని వాటిలోపల కత్తి దాచుకున్నాడు. ఎర్రని పట్టుగుడ్డ మేలిముసుగుగా వేసుకున్నాడు. ఆ వేషంలో అతను అచ్చు ఆడదానిలాగే వున్నాడు. ఆ తరవాత జాగ్రత్తగా తలుపులు తెరచుకొని బయటికిపోయి తెర వెనుక దాంకొని హాల్లోకి చూశాడు. ఇంకా అక్కడ కొద్దిమంది కూర్చునివున్నారు.

ఆ తరువాత ఆ సుల్తాన్ మనస్సులో యిలా ప్రార్థించుకున్నాడు. "ఓ నా ఆత్మా! దారితప్పి వ్యవహరించకుండా వుందును గాక! నేను ఎవరి మధ్యకు వెళుతున్నానో వారు త్రాగుడు మైకంలో నన్ను గుర్తించ కుందురు గాక! (ప్రజలు సుల్తానును గుర్తించకూడదు.) దేవుడు నాకా బలం యిచ్చుగాక!"

మరోమారు దేవుని స్మరించి తానూ త్రాగి తూలుతున్నట్లే నటిస్తూ తిన్నగా హాల్లోకి ప్రవేశించాడు. అక్కడున్న ముష్కరులు, స్త్రీలు కూడా ఆరాజు ఏ స్త్రీ వేషంలో వున్నాడో, ఆ స్త్రీయే అనుకున్నారు.

దొరేరామ్‌కి ఆ స్త్రీని చూడగానే అతనికి కోరిక కలిగింది. ఈమెని అనుభవించా లనుకున్నాడు. ఆమె ఎప్పుడైతే వచ్చి తన ప్రక్కపై కూర్చుందో అప్పుడే ఆమెకు నిద్ర పట్టక తనతో కామ క్రీడలకోసం వచ్చిం దనుకున్నాడు. అనుకుని "ఒసేయ్ బట్టలు విప్పేసి, నాప్రక్కను పడుకో, నేనిప్పుడే వస్తా!" అంటూ లేచాడు.

సుల్తాన్ వళ్లు ఝల్లుమంది. మరో మారు కరుణాత్ముడైన భగవంతుని స్మరించాడు. స్మరించి అతని బట్టల జేబు లన్నీ తడిమాడు. తాళాలు కనిపించలేదు దానితో చెమట పట్టింది. ఇంతలో అతని చూపులు ఎదురుగా ఎత్తుగానున్న కిటికీపై బడ్డాయ్. ఆ కిటికీ రెక్కలమీద జల్తారు నగిషీ చెక్కిన బట్టలు కనపడ్డాయి. ఒక చెయ్యి పైకెత్తి జేబులు తడిమేసరికి తాళాలు దొరికాయ్. అతని వొళ్ళు మళ్ళీ ఝల్లుమంది. గబగబా లెక్క పెట్టాడు. ఏడు తాళాలు ఏడు గుమ్మాలకి ఏడు తాళాలు. ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చి దేవుడా నీ పుణ్యం అనుకున్నాడు. చప్పున బయటికి పారిపోవాలనుకున్నాడు. మొఖం తిరిగినట్లు గట్టిగా డోకు వస్తున్నట్లు నటించి నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుని దొడ్డివేపు పరిగెట్టాడు. ఇదిచూచి దొరేరామ్ అనుకున్నాడు "భగవంతుడు నిన్ను కాపాడుగాక! ఏ ఆడదైనా మగవాడి ప్రక్కలోకొస్తే యిలాగే అవుతుంది."

సుల్తాన్ తిన్నగా లోపలి తలుపు తీశాడు. బయటికి వెళ్ళి జార్ల వేశాడు. ఈవిధంగా ఏడు ద్వారాలు తెరచి తెరవనట్లుగా జార్లేశాడు.

ఏడవ ద్వారం దాటే సరికి అతని పరివారం కనిపించింది. "మహాప్రభూ! ఏంచూశారో చెప్పండి!" అని వాళ్ళు ప్రశ్నించారు.

"ఏం చెప్పడానికిది సమయంకాదు. మీరంతా లోపలికిరండి! ఏం జరుగు తోందో మీరే చూద్దురుగాని-" అన్నాడు సుల్తాన్.

ఆయింట్లో ఏడుగురు ముష్కరులు, పన్నెండుగురు యువతులు-ఏడుగురు స్త్రీలూ అందంగా చందమామల్లా వున్నారని తెలుసుకుంది పరివారం. ఆత్మరక్షణకై కత్తులు, కటార్లు సిద్ధంగా పట్టుకుంది పరివారం. "మహాప్రభో! ఈ వేషమేమిటి మీకు!" అని మహామంత్రి అడిగాడు. సుల్తాన్ నవ్వి ఈ వేషం వేయకపోతే ఈతాళాలు దొరికేవికావు. మాట్లాడకండి!" అన్నాడు సుల్తాన్

అని తాము తిన్నగా ఆ ఆడవాళ్ళిద్దరూ పడుకున్న గదిలోకి వెళ్ళి ఈఆడబట్టలు విప్పేసి తన బట్టలు తొడుక్కున్నాడు. కత్తి మరిచిపోకుండా పొదివి పట్టుకొని తిన్నగా ఆ ముష్కరులు స్త్రీలు వున్న హాలువైపు వెళ్ళి గుమ్మానికున్న తెర వెనుకనుంచి లోపల ఏమిజరుగుతూవుందో తొంగి చూశేడు.

లోపలికి చూస్తూనే అక్కడవున్న వాళ్ళందరిలోకీ ఆ ఎత్తయిన దిండుమీద కూర్చున్న అమ్మాయి చాలా అందంగా వుందని అందరూ ఏక కంఠంతో అన్నారు. ఆపిల్ల మరొకరి సొత్తు కాకపోతే నాసొత్తు చేసుకుంటాను అన్నాడు సుల్తాన్.

ఇలా వాళ్ళందరూ ఆ హాలుని గుమ్మం తెరవెనుకనుంచి పరిశీలిస్తుండగా దొరేరామ్ తన మంచంమీంచి క్రిందికి దిగాడు. అతని వెనుకనే ఒక అందమైన ఆడది దిగింది. ఆ వెంటనే ఒక ముష్కరుడు యింకొక స్త్రీతో ఆమంచం ఎక్కాడు. యిలా ఏడుగురు ముష్కరులు ఏడుగురు స్త్రీలను ఒకరి తరువాత ఒకర్ని అనుభవించడం చూశారు. (సశేషం)

# రిషి ఫార్మా ఆయుర్వేద ఔషధాలు

(GMP Certified Ayurvedic Drugs)

## సఫల




స్త్రీల అపక్రమ బహిష్టుని సరిచేసి ఋతుక్రమాన్ని చక్కబరిచి, అండోత్పత్తిని కలిగించే మందు. సంతానం లేనివారు, ఉన్నవారూ కూడా వాడవచ్చు. పథ్యం లేదు, వేడి చేయదు.

- రోజుకి 2 కేప్సూల్సు లేదా డాక్టరు సూచించిన ప్రకారం

## ఎనర్జెక్స్




పగలల్లా పని చేసి సాయంత్రానికి అలసిపోయి, శక్తి కోల్పోతున్నారా? బడలిక, నిస్సత్తువ, స్ట్రెస్ లకు గుడ్‌బై చెప్పి రోజంతా ఎనర్జీతో ఉండండి. ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండండి!! లైంగిక శక్తికి కూడా మంచిది.

అశ్వగంధ, శతావరి, విదారి, బల, శ్వేతముస్లి వంటి నిరూపిత ఔషధ మూలికలతో తయారుచేయబడింది.

- రోజూ ఉదయం ఒకటి, సా. ఒకటి కేప్సూల్సు వేసుకోవాలి. లేదా డాక్టరు సూచించిన ప్రకారం.
- సైడ్ ఎఫెక్టులు, పత్యం లేవు. అలవాటుగా మారిపోయే మందు కాదు. ఎక్కువకాలం వాడినా నష్టం లేదు.

## మెడ్‌నిల్




డయాబెటిస్‌ని (టైప్ 2) కంట్రోల్ చేయుటకు సైడ్ ఎఫెక్టులు లేని ఆయుర్వేద ఔషదం ... పథ్యం లేదు. వేడి చేయదు

- రోజూ ఉ॥ టిఫిన్‌కి మ॥ భోజనానికి అరగంట ముందు ఒక్కొక్క కేప్సూలు లేదా డాక్టరు సూచించిన ప్రకారం
- 4-6 వారాల పాటు ప్రతివారం షుగర్ చెక్ చేయించుకోవాలి
- ప్రస్తుతం వాడుతున్న మందులు మొత్తంగా మానెయ్యకుండా షుగర్ చెక్ చేయించు కుంటూ, వాటిని క్రమేణా తగ్గించుకోవాలి.
- డాక్టరు పర్యవేక్షణలో వాడటం సురక్షితం

## వైటెక్స్




స్త్రీ పురుషులిద్దరికీ శక్తికి, తృప్తికి, సంతోషానికీ.. వైటెక్స్ వాడండి. అలసట, నిస్సత్తువ, నిస్త్రాణ, స్ట్రెస్ వల్ల కలిగే లైంగిక సమస్యల్ని తొలగించి, కామవాంఛను, కామ సామర్థ్యాన్ని పునరుద్ధరిస్తుంది. సురక్షితం. అలవాటుగా మారదు.

- రోజుకి 2 కేప్సూల్సు లేదా డాక్టరు సూచించిన ప్రకారం

## సంతానం కోరుకుంటున్న పురుషుల కోసం...

## *VITOPHER-n*




వీర్యకణాల సంఖ్య, మొటిలిటీ, మార్ఫాలజీ మెరుగుపరిచి, సాఫల్యతా లోపాన్ని సరిచేస్తుంది!

## ఫ్రీమూవ్




కీళ్ళ నొప్పులు, నడుంనొప్పి, కండరాల నొప్పులు, చికెన్‌గున్యా నొప్పులకు గుడ్‌బై చెప్పండి. పథ్యం లేదు. వేడి చేయదు

- రోజుకి 2 లేదా 3 కేప్సూల్సు మంచినీళ్ళతో వేసుకోవాలి.
- 3-5 రోజుల్లో గుణం కనిపిస్తుంది

Contact :

**Rishi Pharma Marketing, 40, Industrial Estate, Samalkot - 533440**
**Ph : 0884-2327454**



# అత్యాచారం కాదు....లైంగిక దాడి

రేపిస్టులకు ఇరవయ్యేళ్ళ కఠిన కారాగార శిక్ష విధిస్తూ రూపొందించిన ఆర్డినెన్స్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. అత్యాచార నిందితులకు కఠిన శిక్షలు విధించే అంశంపై జస్టిస్ వర్మ చేసిన ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఘోరనేరాలకు పాల్పడే వారికి మరణశిక్ష లేదా యావజ్జీవ శిక్ష విధించడాన్ని కూడా ఆర్డినెన్స్‌లో పొందు పర్చారు.

ఢిల్లీలో పారామెడికల్ విద్యార్థిపై సామూహిక అత్యాచారం, హత్య జరిగిన నేపథ్యంలో వర్మ కమిటీ గత జనవరి 23న సమర్పించిన నివేదికను కేబినెట్ కూలంకషంగా చర్చించింది. మహిళలను వెంటాడటం, అక్రమ రవాణా చేయటం, పనిస్థలాల్లో లైంగిక వేధింపులు వంటి చర్యలు మహిళలపై జరిపే నేరచర్యలుగా ఇకపై పరిగణించనున్నారు.

ప్రత్యేకించి అత్యాచారానికి పాల్పడిన వారికి 20 ఏళ్ళ జైలు శిక్ష విధించాలనే ప్రతిపాదనను కేబినెట్ గట్టిగా సమర్థించింది. ఇంతవరకు రేపిస్టులకు ఏడేళ్ళ నుంచి యావజ్జీవం వరకు శిక్షలు విధిస్తుండటం తెలిసిందే.

ఘోరనేరాలకు పాల్పడిన కేసులలో పాల్పడిన బాలనేరస్థుల వయస్సును 18 ఏళ్ళనుంచి 16 ఏళ్ళకు తగ్గిస్తూ బాల న్యాయ చట్టంలో మార్పు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇకపై చట్టంలో అత్యాచారం అనే పదానికి బదులు లైంగిక దాడి అనే పదం ఉపయోగించనున్నారు.

### ఆర్డినెన్స్ విశేషాలు

• సామూహిక అత్యాచారాన్ని ఇకపై కొత్త నేరంగా గుర్తించనున్నారు. గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన వారికి కనీసం 20 ఏళ్ల శిక్ష విధిస్తారు.

• మహిళ శరీరానికి ఉద్దేశ పూరితంగా నష్టం కలిగించడం, తగులబెట్టడం, యాసిడ్, చల్లి వికలాంగులను చేయడం వంటి చర్యలకు కనీసం 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. దీన్ని యావజ్జీవానికి కూడా మార్చడమే కాకుండా రూ. 10 లక్షల జరిమానా కూడా విధిస్తారు.

• విడిపోయి దూరంగా ఉన్న భార్యపై అత్యాచారం జరిపే వ్యక్తికి ఏడేళ్లు జైలు శిక్ష విధిస్తారు.

• బాలికలను, మహిళలను వెంటాడటం, మహిళల శరీరాంగాలను చూడటానికి పాల్పడటం, ఉద్దేశ పూరితంగా వారిని లైంగిక దృష్టితో తడమటం, తాకటం వంటి చర్యలకు పాల్పడితే కనీసం ఒక సంవత్సరం జైలుశిక్ష తప్పదు.

• మహిళలపై ఈ కొత్త నేరాలకు సంబంధించి ఐపీసీ 509 సెక్షన్‌ను పునర్నిర్వచిస్తూ సవరించనున్నారు.

• మహిళలను అక్రమ రవాణా చేసేవారికి కనీసం ఏడేళ్లు లేదా యావజ్జీవ శిక్ష

• అత్యాచార ఘటనను నివారించని, అత్యాచార ఘటన పట్ల స్పందించని ప్రభుత్వోద్యోగులకు ఒకటి నుంచి అయిదేళ్ళ జైలు శిక్ష విధిస్తారు.

• అత్యాచారాన్ని మహిళలకు వ్యతిరేకంగా మాత్రమే జరిపే నేరంగా గుర్తిస్తారు. లైంగికదాడిని నిర్వచించడానికి సెక్షన్ 354ను సవరిస్తారు.

• పురుషులకు వ్యతిరేకంగా జరిగే లైంగిక నేరాలను కూడా ఈసెక్షన్‌కిందే పరిగణిస్తారు

• నేరాలకు పాల్పడిన బాలనేరస్థుల వయస్సును 18 నుంచి 16 సంవత్సరాలకు తగ్గించనున్నారు.



# ఎస్కిమో జాతి ప్రేమ జీవితం

ఆర్కిటిక్ ఖండం ప్రాంతం యావత్తూ మంచు గడ్డతోనూ, మంచుపొగతోనూ నిండి ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలంలో మంచుగాడ్పులు వీచి, ప్రాణాలు కొరికేస్తాయి. మంచు తుఫానులు మహోధృతంగా వీచి–అక్కడ నివసించే నిస్సహాయులైన ఎస్కిమోలను గడగడ వణికిస్తాయి. మైనస్ పద్దెనిమిది డిగ్రీల సెంటిగ్రేడు ఉష్ణోగ్రత! రక్తమే గడ్డకట్టుకు పోతుంది. అలాంటి ప్రదేశాల్లో సూర్యదర్శనమన్నా లేకుండా అనుక్షణం మృత్యువుతో చెలగాటమాడుతూ జీవించే వాళ్ల కామజీవితం ఎలా ఉంటుంది?

గృహస్థధర్మంగా అతిథులకు తాత్కాలికంగా తమ భార్యనిచ్చి సత్కరించే వేదకాలపు ఆచారం ఎస్కిమోలలో ఉన్నది.

వీరి దృష్టిలో బ్రహ్మచర్యం అవాంఛనీయమైనది, ప్రమాదకరమైనది కూడా. రజస్వలకాగానే ఆడపిల్లలకు పెళ్ళిచేస్తారు. కనుక కన్యగా గర్భవతులైన స్త్రీలు ఎవరూ ఉండరు. భర్తను విడిచిపెట్టిన స్త్రీలకు కూడా వెంటనే మరొక భర్త దొరుకుతాడు. గ్రీన్‌లాండ్ పశ్చిమకోస్తాలో క్రైస్తవులు ఉన్నారు. వారిలో కన్యాగర్భాలు నింద్యం కాదు. ఈ జాతి స్త్రీలు తమ ప్రేమ వ్యవహారాలను రహస్యంగా దాచుకోరు.

## వివాహం

తండ్రి పెంపకంలో వున్న ఆడపిల్లని అతని సమ్మతిపైనే తెచ్చుకొని వివాహం చేసుకునే పద్ధతి అక్కడ సర్వసామాన్యంగా ఉంది. అప్పుడప్పుడు ఒంటరిగా లభించిన కన్యల్ని చెఱచి

ఎత్తుకుపోయే పైశాచిక వివాహాలు కూడా జరుగుతూంటాయి. అలాంటివి జరిగినా తల్లిదండ్రులు అంతగా పట్టించుకోరు.

ఈ జాతిలో కన్యాశుల్కాలెక్కువ. డబ్బిచ్చి కన్యలను కొనుక్కోదలచిన యువకులు పోటాపోటీలుగా వస్తారు. అప్పుడప్పుడు కత్తియుద్ధాలకు కూడా దిగుతుంటారు.

బ్యాంక్సులాండు ప్రాంతపు ప్రజల ఆచారం ప్రకారం కన్య నడుముకు త్రాడుకట్టి అత్తింటికి లాక్కుని వెడతారు. ఆ కన్యను కోరే మరికొందరు దారిలో అటకాయించి, ఆమెను ఎత్తుకు పోవటానికి ప్రయత్నించడం–ఒక వైపు వారు త్రాడు లాగుతూ ఉంటే, మరోవైపువారు కన్యను లాగుతుంటే ఒక్కొక్కప్పుడు ప్రాణప్రమాదకరమైన పరిస్థితులు ఆ పిల్లకు దాపురించటం జరుగుతూంటుంది.

## పెళ్ళిపద్ధతి

ఇంతకీ పెళ్ళి తతంగమంటూ ఆ జాతిలో ఏదీలేదు. మగవాడు ఆడపిల్ల యింటికెళ్ళి, తండ్రిని ఒప్పించి, ఆమెను బలాత్కారంగా తన యింటికి లాక్కుచక్కాపోతాడు. అప్పుడప్పుడు ఆ పిల్ల పుట్టింటికి పారిపోతూ ఉంటుంది. ఆవిడ వెళ్ళినప్పుడల్లా వెంటపడి, తిరిగి తెచ్చుకోవలసిన విధి భర్తది! అదంతా ఆడదానికి ఉండవలసిన గొప్ప మర్యాదగా భావిస్తారు. ఇలా కొన్నేళ్ళు గడిచేసరికి ఆవిడే భార్యగా, గృహిణిగా స్థిరపడిపోతుంది.

మొదటి రెండేళ్ళూ 'మచ్చు' కాపురం చేస్తారు. ఆ భర్తతో బ్రతకటం కష్టమంటే అతగాణ్ని వదిలేసి పుట్టింటికి చక్కావస్తుంది. తాను తెచ్చుకున్న సామానంతా పట్టుకొచ్చేస్తుంది. అతనిచ్చిన కన్యాశుల్కాన్ని వాపసు చేసివేస్తారు. ఇలా కాపురం విడిచిన స్త్రీలు పుట్టింటికి పోనక్కరలేదు. తమకు నచ్చిన మరొక మగాణ్ణి చేపట్టి వాడింటికే వెళ్ళిపోవచ్చును. అయితే పిల్లలు పుట్టాకమాత్రం సాధారణంగా జంట విడిపోవటమంటూ ఉండదు.

## భార్య అప్పు

మీరు ఎస్కిమోల యింటికి వెళ్లారనుకోండి! ఎంతో ప్రాణమిచ్చే అతిథ్యమిస్తారు. ఆ రాత్రి అతని భార్యను మీ ప్రక్కలో పడుకోనిస్తారు. వాళ్ళ అతిథిమర్యాద అది!

అంతేకాదు ఆడదాన్ని సంపాదించుకోలేని అభాగ్యులుంటారు అలాంటివారు కూడా "దేహీ" అని అడిగితే గృహస్థులు తమభార్యను అప్పగించడానికి సందేహించరు.

ఎస్కిమో స్త్రీ ఆరునెలల కొకసారి బహిష్టవుతుంది. పురుషుల్లో



కామం కేవలం వేసవికాలంలోనే కలుగుతుంది. అప్పుడిక బలాత్కారంగా ఏ పురుషుడయినా ఏ స్త్రీనయినా అనుభవిం చేస్తాడు. అందుకు నిరోధించిన స్త్రీ ఒక పట్టాన ప్రాణాలతో బైటపడదు.

యింట్లో ఎంతమందివున్నా, అందరూ పూర్తినగ్నంగా పెద్ద తోలుసంచిలో దూరి నిద్రపోతారు.

గర్భాన్ని ధరించిన ఎస్కిమో స్త్రీ రతానికి విముఖంగా ఉంటుంది. అలాంటప్పుడు భర్తకు కామవాంఛ కలిగితే, తన భర్త కామవసరాలు తీరేనిమిత్తం యిరుగు పొరుగు వాళ్ళని అడిగి ఒక స్త్రీని తీసుకొచ్చి అప్పగిస్తుంది. అంతేగానీ, అతనే తన యిష్టం వచ్చిన స్త్రీతో తిరగడానికి వీలులేదు. తాను అందించలేని సుఖాన్ని తన భర్తకు మరో స్త్రీ ద్వారా కలిగించే బాధ్యత ఆ స్త్రీదే.

ఈ ప్రాంతంలో ఇంచుమించు ఆరునెలలు రాత్రి, ఆరునెలలు పగలు! ఇదే స్వర్గం కాబోలు! ఈ స్వర్గంలో రాత్రింబవళ్ళు తాత్కాలికంగా భార్యల్ని మార్చుకుంటూ ఉండటం జరుగుతుంది. దానికి ఆవిడ అనుమతీ, ఆవిడ భర్త అనుమతీ అతను పొందుతాడు. అతని భార్య కూడా అనుమతిస్తుంది. ఆ కాలంలో ఆవిడ తనభర్త అనుమతిపై మరొకని పొందు గూడుతుంది. రాత్రిళ్ళు పెందరాళే స్త్రీయే సరసుడింటికి వెళ్ళి మర్నాటి ఉదయం తిరిగి తనయిల్లు చేరుకుంటూ ఉంటుంది.

19వ శతాబ్దంలో విదేశస్థులు ఈ గ్రీన్‌లాండు దీవిని కనుగొన్నారు. ఆ రేవుల్లో నౌకలు నిలబెట్టి స్థానిక కాంతల్ని ఆనందంకోసం సేకరించేవారు. వారికి మద్యం యిస్తే చాలు. ఆ మదవతులు అందరూ తేలికగా లొంగిపోయేవారు. మగవాళ్ళకి డబ్బిచ్చి వారి భార్యల్ని తెచ్చుకోవటం కూడా జరిగేది.

# శ్రీ క్రాంతికార్ క్యాంపులు



భద్రాచలం ఎం.పి. శ్రీ బాబూరావు, ట్రైబల్ వెల్ఫేర్ నాయకులు శ్రీ తిరుపతిరావు గార్లతో



భార్య శ్రీమతి పద్మసాహితి (డిప్యూటీ రిజిస్ట్రార్) తో బ్లాంకెట్లు పంచుతూ



భార్య క్షమతి పద్మసాహితి (డిప్యూటీ రిజిస్ట్రార్) తో ..
గిరిజనులకు బ్లాంకెట్లు పంచుతూ




భద్రాచలం ఎం.పి. డా. బాబూరావు గారితో
ముఖ్య అతిథిగా డా. క్రాంతికార్








# ఆహారం, ఆరోగ్యం, యోగా

- క్రాంతికార్

పరీక్షలొస్తున్నాయి!

ప్రతి విద్యార్థి ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్త వహించాలి. పరీక్షల సమయంలో ఇది చాలా అవసరం. కొంతమంది తరచు టీలు త్రాగడం వలన భోజనం మానేస్తారు. లేదా తక్కువ తింటారు. రోజూ టైమ్‌కి భోజనం చేయడం చాలా అవసరం. ఎక్కువ ఆయిలీ ఫుడ్‌ను తీసుకోకూడదు. మషాలాలు దిట్టంగా ఉన్న ఆహార పదార్థాలు తినడం మంచిది కాదు.

## సమతుల్య ఆహారం తినాలి!

'వెల్ బేలన్సడ్ డైట్' తీసుకోవాలి. ఏదీ అతిగాగాని, ఏదీ తక్కువగాని తీసుకో కూడదు.

మనిషి ఆలోచించాలన్నా పని చేయాలన్నా ముందు శక్తికావాలి. ఆ శక్తి సమతుల్య ఆహారం నుండి వస్తుంది. సమతుల్య ఆహారం శక్తి నివ్వడంతోబాటు, అనారోగ్యం రాకుండా నిరోధశక్తి నిస్తుంది. మెదడుకు ఆలోచించగలిగే మంచి శక్తి లభిస్తుంది. ఆకు కూరలు, క్యారట్, బీన్స్, పప్పు వంటివి ఆహారంలో ఉండేటట్లు చూడాలి.

## రోజూ ఎగ్ తినండి

వీలయినవారు రోజూ ఒక కోడిగుడ్డు తినడం మంచిది. కోడిగుడ్డులో మంచి పోషక విలువలున్నాయి. రోజూ ఒక కోడిగుడ్డు తీసుకుంటే మెదడుకు, శరీరానికి ఆరోగ్యరక్షణకు కావాలసిన విలువలు లభిస్తాయి.

## చెయ్యి! చెయ్యి! యోగా!

ఇక చాలా ప్రధానవిషయం శరీర వ్యాయామం. మనిషి ఆరోగ్యంగా ఉండా లన్నా మనస్సు ఆరోగ్యంగా, షార్ప్‌గా ఉండాలన్నా రోజూ యోగాగాని, ఏరోబిక్స్‌గాని చేయడం అవసరం. మనిషిలో చురుకుదనాన్ని, ఉత్సాహాన్ని ఇవి పెంచడమే కాకుండా, శరీరంలోని ప్రతి వ్యవస్థను అద్భుతంగా పనిచేసేలా చేస్తూ అన్ని రంగాలలో చక్కటి ఫలితాలు తెప్పించగలవు.

రోజూ యోగాగాని, జనరల్ ఫిట్‌నెస్ ఎక్సరసైజులు గాని ఒక అరగంటపాటు చేయడం వలన ఇప్పటి ఆరోగ్యంతో బాటు, భవిష్యత్‌లో వివిధ శారీరక, మానసిక సమస్యలు రాకుండా ఆపవచ్చు. ఇప్పటికే మీకు వివిధ సమస్యలుంటే త్వరగా బయట పడవచ్చు. చదువులో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం, యోగా వలన పెరుగుతుంది. మనిషిలో నీరస మనస్తత్వం పోతుంది. మనస్సును,శరీరాన్ని నియంత్రించే అద్భుత సాధనం యోగా.

## ప్రాణాయామం ఎలా చేయాలి?

మనస్సును – శరీరాన్ని (Psyche & Soma) కలిపే, అద్భుతమయిన ప్రాచీన ప్రక్రియ ఇది.

అసలు ప్రాణాయామం అంటే ఏమిటి? సంస్కృతంలో 'ప్రాణ' అంటే ఇంగ్లీషులో 'Vital Force" లేదా 'Cosmic Energy' అని అర్థం. మన భాషలో చెప్పాలంటే 'ప్రాణం' అంటే బ్రతుకు. ఇంకా చెప్పాలంటే 'ఊపిరి'.

'ఆయామ అంటే ఊపిరిపై అదుపు (Control of the Prana) అని అర్థం. దీన్నే 'బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్' అని కూడా అంటారు. దీన్నే మీరు రోజూ చేయాలి!

## దాని వ్యవహారం ఏమిటి?

ప్రాచీన కాలం నుండి ఆధునిక ఉరకలు పరుగుల సమాజం వరకు ప్రాణాయామం వలన ఎన్నో ప్రయోజ నాలున్నట్లు కనుగొన్నారు. దీనికెన్నో పద్ధతు లున్నాయి. ఎన్నో రకాల ప్రాణాయామా లున్నాయి.

కాని వీటన్నిటి కంటే వేలాది మందిపై ప్రయోగించి ఎక్కువ ఫలితాలిచ్చిన సులు వైన ప్రక్రియను పరిశోధనలు చేసి ఎంచు కోవడం జరిగింది. దీన్ని ఉదయం – సాయంత్రం పావుగంట చొప్పున చేయండి. ఎంతటి ఆరోగ్యం, ఏకాగ్రత, ప్రశాంతత పెరుగుతాయో చూడండి. ఇక రోజూ మీరు చేయడంలోనే అంతా ఉంది.

## ఎలా చేయాలంటే....?

శవాసనం వేసుకొని పడుకోండి లేదా పద్మాసనం వేసుకొని కూర్చోండి. నడుం వాల్చినా పర్వాలేదు. అన్నిటికన్న బెస్ట్ మొదటి విధానమే.

వీలయినంత ఫ్రీగా ఉండండి. కళ్ళు

మూసుకోండి. గుండె నిండా గాలి పీల్చుకోండి.

"డీ....ప్ బ్రీథ్"

నెమ్మదిగా గాలిని వదులుతూ
మనస్సులో 'RELAX' అనుకోండి.

R......E......L......A.....X.....

తిరిగి గాఢంగా గాలి పీల్చుకోండి. వదిలే ప్రతీసారి నెమ్మదిగా మనస్సులో 'రిలాక్స్' అనుకోండి.

గాలి పీల్చేటప్పుడు మీలో అద్భుత మయిన శక్తి పెరుగు తున్నట్లు, ఉత్సాహం, హుషారు, ఏకాగ్రత పెరుగుతున్నట్లు ఫీలవ్వండి.

గాలి వదిలే టప్పుడు మీలోని టెన్షన్‌లు యాంగ్జయిటీ మానసిక వత్తిడి మీనుంచి దూరం అవుతున్నట్లుగా, హాయిగా, ప్రశాంతంగా ఫీలవ్వాలి. ఇలా పావుగంట పాటు చేయాలి.

ఇక్కడ 'RELAX' అనే పదాన్ని మనస్సులో అనుకోవడం ద్వారా ఆ పదాన్ని ధ్యానిస్తున్నట్లు చెప్పుకోవచ్చు. కాబట్టి 'మెడిటేషన్' ద్వారా వచ్చే ఫలితాలు కూడా ఈ ప్రక్రియ ద్వారా పొందవచ్చు.

ఉదయం - సాయంత్రం ఇలా చేయడం వలన కేవలం వారం-పది రోజులలో మీలో మంచి మార్పులు కన్పిస్తాయి.

మీలో పెరిగిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం మీరే గమనించండి. ఇది అద్భుతమయిన రిలాక్సేషన్ ప్రక్రియ.

ఇది విద్యార్థులే కాకుండా బిజీ మనుష్యులు, ఆందోళనలు, టెన్షన్‌లు ఎక్కువగా ఉన్న రంగాల్లో ఉన్నవారు, నిద్రపట్టని వారు ఆచరించడం చాలా మంచిది.

## ప్రాణాయామం లాభం ఏమిటి?

విద్యార్థులకు మెంటల్ బ్యాలన్స్ వస్తుంది. విద్యార్థి మెదడు నుండి త్వరగా 'ఆల్ఫా' తరంగాలు వస్తాయి. మెదడు షార్ప్‌గా మారుతుంది. చదివితే త్వరగా వంటపడుతుంది. చలాకీగా, హుషారుగా ఉంటారు. నీరస మనస్తత్వం, డిప్రెషన్, యాంగ్జయిటీ, టెన్షన్ తగ్గుతాయి. జ్ఞాపక శక్తి పెరుగుతుంది. గుండెదడ, కాళ్ళు చేతులు వణకడం తగ్గుతాయి. ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. శారీరక, మానసిక ఆరోగ్యంపెరుగుతుంది.

## చివరిగా ఓ మాట

ఈ ప్రక్రియను విద్యార్థులు ఎప్పుడు మానసికంగా, శారీరకంగా అలసటగా ఉంటే అప్పుడు ఆచరించవచ్చు. ఆఖరికి పరీక్ష హాలులో కూడా టెన్షన్, యాంగ్జయిటీ తగ్గడానికి 4-5 సార్లు కళ్ళు మూసుకొని (కూచుని) చేయవచ్చు.

ఓ రెండు గంటలు చదివిన వెంటనే కాస్త అలసటగా ఉన్న వెంటనే ఓ10-15 సార్లు ప్రాణాయామం చేయడం వలన తిరిగి మెదడు షార్ప్‌గా మారుతుంది. మనస్సు ప్రశాంత పడుతుంది. తిరిగి చదివితే బాగా అర్థం అవుతుంది. చదివి-చదివి అలసిన మెదడు విశ్రాంతిని పొందుతుంది. ఆక్సిజన్ బాగా సరఫరా అవుతుంది. తిరిగి మెదడు నూతనోత్తేజాన్ని పొందుతుంది. మెదడులోని కణాలు చురుకుగా పని చేస్తాయి. సో, విద్యార్థులారా! తప్పనిసరిగా మీరు ప్రాణాయామాన్ని చేయాలి. సరేనా?



# అలా అయి ఉంటేనా?!




**కొం**తమంది ఎప్పుడూ ఏదో ఒక విషయంలో అసంతృప్తి చెందుతూనే ఉంటారు. మూడ్ బాగోలేదంటారు. తాము విజయం సాధించలేకపోవడానికి ఫలానా పరిస్థితులు ఎదురయ్యాయంటారు. ఏమయినా, "అయితే' (If) అనే పదం ఎక్కువగా ఉపయోగిస్తూ తమని తాము నిరంతర వేదనకు గురిచేసుకుంటారు.

**కొన్ని 'అయితే'లు పరిశీలించండి.**

1. నాకేగాని భార్యా, కుటుంబ జంజాటం లేకుండా ఉండి ఉంటే...?
2. నాకే గాని డబ్బు ఉండి ఉంటే...?
3. నాకే గాని సరయిన ఎడ్యుకేషన్ ఉంటేనా...?
4. నాకేగాని ఉద్యోగం వస్తేనా...?
5. నాకు మంచి ఆరోగ్యం గాని ఉంటే...?
6. నాకు కాలం అనుకూలించి ఉంటే...?
7. నన్ను ఎదుటివారు సరిగా అర్థం చేసుకొని ఉంటే...?
8. నాకు పరిస్థితులు అనుకూలించి ఉంటే...?
9. నాకు సరైన అవకాశం ఎదురయ్యి ఉంటే...?
10. నాకేగాని అవకాశం వస్తేనా...?
11. నేనేగాని యువకుడ్ని అయి ఉంటేనా...?
12. నేను డబ్బున్న ఇంట్లో పుట్టి ఉంటేనా...?
13. నా పిల్లల్ని, కుటుంబాన్ని చూసుకునే వారు ఉండి ఉంటేనా...?
14. నా కుటుంబం నన్ను సరిగా అర్థం చేసుకొని ఉంటే...?
15. నేను మరో రాశిలో పుట్టి ఉంటేనా ...?
16. నా జాతకంలో టైము బాగుండి ఉంటేనా...?

**అంతా ఇటువంటివారే!**

తాను విజయం సాధించక పోవడానికి, ఏ పనులూ చేయలేక పోవడానికి, అశాంతిగా మూడ్‌ని పాడుచేసుకొని ఉండడానికి సవాలక్ష కారణాలు చెప్పే వారంతా పరాజిత మనస్తత్వం కలవారే.

వీరికిప్పుడు ఎంత ఐశ్వర్యం వచ్చినా జీవితంలో సుఖశాంతులను పొందలేరు. ఎప్పుడూ ఏదో ఒక అసంతృప్తి వీరిని వెంటాడుతూనే ఉంటుంది. ఆయా పరిస్థితులుంటే తాము ఆనందంగా, ప్రశాంతంగా ఉండగలిగి ఉంటామని, విజయం సాధించి ఉందుమని చెప్పేవారంతా ఆ పరిస్థితులు నిజంగా లభిస్తే, సంతోషాన్ని గాని, విజయాన్ని గాని పొంది ఉండరు.

కావాలంటే – మీ జీవితాలను, ప్రక్కవారి జీవితాలను ఒకసారి బేరీజు వేసి చూసుకోండి. మీరే కాదు. మీకు మల్లే మీ ప్రక్కవారు కూడా సంతోషంగా లేకపోవడానికి, విజయం సాధించలేక పోవడానికి ఎన్నో కారణాలు చెపుతారు.

**ఒక ఉదాహరణ**

ఒక ప్రముఖ వ్యక్తి చనిపోయేముందు తన ఆస్తులను ఇద్దరు కొడుకులకు, కూతుళ్ళకు పంచేసాడు. చిన్నకొడుకుకు ఒక వ్యాపార సంస్థ వచ్చింది. దాన్ని సరిగ్గా నిర్వహించడం మాని, అప్పుల్లో కొట్టుకు పోయాడు.

చక్కగా మంచి వ్యాపారం ఇస్తే ఎందుకు చేసుకోవడం లేదని ప్రశ్నిస్తే –

- క్రాంతికార్

"నాకు వెహికల్ లేదు. వెహికల్ ఉండి ఉంటే దంచేద్దును!" అన్నాడు. అతని అన్నగారు లోన్ తీసుకొని వెహికల్ కొని ఇచ్చాడు. అయినా వ్యాపారం చేయడం మాని దాంతో షికార్లు కొట్టడం మొదలుపెట్టాడు.

ఇప్పుడు వ్యాపారం ఎందుకు చేయలేకపోతున్నావంటే మా అన్నయ్య, వదిన సహకరించడం లేదన్నాడు. ఇలా జరుగుతూ 10 ఏళ్ళు కావస్తున్నా అతను నేటికీ సరిగ్గా స్థిరపడలేకపోయాడు.

ప్రతీ సందర్భంలోనూ పరిస్థితులు తమ కనుకూలంగా లేనందుకే విజయం సాధించలేదని చెప్పుకొనే వారెప్పుడూ సంతోషంగా ఉండలేరు. బద్ధకం, వాయిదాల మనస్తత్వంతో, తమని తాము మోసం చేసుకుంటూ గడిపేస్తారు.

చివరికి వీరు వెనక్కి తిరిగిచూసుకుంటే ఏమీ మిగలదు. అలా చూసుకొని వర్రీ అవుతూ ఏదో ఒక మంచి టైమ్ రాకపోతుందా? అని ఎదురుచూస్తూనే కాలం గడిపేస్తారు.

ఇలా 'అయితే!'లు పెట్టే అలవాటున్న వారికి జీవితం నుండి పూర్తిస్థాయి సంతోషం లభించదు. ఏ రోజుకారోజు ప్రతి అంశం నుండి ఆనందం పొందగలిగే వైఖరిని పొందితేనే ఎవరయినా సంతోషంగా, ప్రశాంతంగా బ్రతగ్గలరు.

రేపెప్పుడో ఏదో 'అద్భుతం' జరుగుతుందని ఎదురు చూస్తూ కాలం వెళ్ళదీస్తే, అప్పటికీ మీరేమీ సంతోషాన్ని, ప్రశాంతతను పొందలేరు. అలాఅలా వయస్సు కాస్తా అయిపోతుంది.

**మీకు గతంపట్ల అసంతృప్తి ఉందా?**

మీకు మీ గతంపట్ల అసంతృప్తి ఉంటే, అది నేటి, రేపటి జీవితాలను శాసిస్తుంది. మీ పుట్టుక, బాల్యం, చదివిన చదువులు, మీ భాగస్వామి ఎంపిక... ఇలా ఎన్నో అంశాలలో మీకు అసంతృప్తి ఉంటే, దాన్ని మీరిప్పుడు తలచుకుంటూ, అలా జరగడం వల్లే ఇలా అయ్యానని ఫీలవుతూ ఉంటే (Dissatisfaction of the past) అది నేటి జీవితాన్ని రుచి-పచి లేనిదానిగా (Distaste of the present)గా మార్చి వేస్తుంది.

"హలో! ఎలా ఉన్నారు?" అని ప్రశ్నిస్తే "ఏదో జీవితం... అలా సాగిపోతుందని" చెప్పే వారంతా ఈ కోవలోకే వస్తారు. ఎప్పుడైతే వర్తమానం రుచి-పచి లేకుండా సాగుతుందో, వారికి భవిష్యత్‌పై అపనమ్మకం (Distrust of the future) ఏర్పడుతుంది. అదే అభద్రతా భావం (Insecurity feeling) అంటే...!

ఇది లేని వారు మన సమాజంలో చాలా తక్కువ మంది. కారణం... జీవితంలో ఏర్పడిన అంసతృప్తులను ఏదో ఒక అంశానికి ముడిపెట్టి ఆలోచించడం అనే దృక్పథానికి అలవాటు పడిపోవడం వలన గతం పట్ల అంసతృప్తి నేటి జీవితం చప్పగా ఉండడానికి, నేటి చప్పగా రుచి-పచి లేని జీవితం 'రేపు' పట్ల భయం కల్గడానికి కారణం అవుతుంది.

గతంలో ఏం జరిగినా అవి జరిగిపోయిన విషయాలు. వాటిని మీరేమీ మార్చలేరు. 'నేటి'ని మీ చేతుల్లో పెట్టుకొని, ఇక్కడ నుండి ఏ పరిస్థితులకయినా అలవాటు పడి, సుఖ-సంతోషాలతో ఉండడానికి ప్రయత్నిస్తానని గట్టి నిర్ణయానికి వస్తే అది మీ జీవితాలకు ఎంతో ప్రశాంతతను, ఆనందాన్ని, విజయాన్ని తెచ్చి పెడుతుంది.

**గతం చరిత్ర - రేపు మిథ్య - మరి నేడో...?**

ఒక నిమిషం గడిచినా అది గడిచిన దాని క్రిందే లెక్క. అంటే గతించినదంతా చరిత్ర క్రిందే లెక్క. (Past is history). దాన్ని మీరు మార్చలేరు. మరి రేపో... రేపు ఎలా ఉంటుందో ఎవరికి తెలుసు? అంతా మిష్టరీగానే చెప్పాలి. (Future is mystery).

'రేపు' వచ్చేదాక, అది ఎలా ఉంటుందో ఎవరికి తెలియదు. మరి వర్తమానం (Present) అంటే... మనిషి జీవితానికి లభించిన ఒక బహుమానం (Gift). అంటే "Present is Gift" అని మీరు భావిస్తే అదే మీ జీవితాలకో లిఫ్ట్ (Lift) అయ్యి పైకి... పై.. పైకి తీసుకుపోతుంది. కాని, మనం అలా చేస్తున్నామా...? లేదు...!

గతం గురించి ఎంత వర్రీ అవ్వాలో అంత అవుతున్నాం. అలా చేయకుండా ఉంటే బాగుండును... ఇలా చేస్తే బాగుండును. అనుకుంటూ, గతంలోకి తొంగి చూసి, తీరుబడిగా వాటిని జ్ఞాపకం తెచ్చుకొని ఏడుస్తున్నాం.

అదే సందర్భంలో రేపెలా సాగుతుందో, జీవితాలు ఎలా ఉంటాయో అనే అభద్రతా భావంతో జీవితాన్ని గడుపుతున్నాం. ఇదంతా వర్తమానాన్ని ఛిన్నాభిన్నం చేస్తుంది. అశాంతికి కారణం అవుతుంది. దాంతో అపజయాలు ఎదురవ్వడం మామూలు విషయం అయ్యిపోతుంది. అలా కాకుండా 'నేటి'ని మీరు బంధించి, ఎంత ఆనందపడాలో అంత ఆనందపడి, ఎంత సాధించాలో అంతా సాధించి, ఎంత ఆరోగ్యంగా ఉండడానికి వీలవుతుందో అంత ఉండడానికి ప్రయత్నిస్తే, Present is Gift అనేది తప్పక నిజం అయ్యి తీరుతుంది.

# 98481 90302



సత్తి, డిప్రెషన్, నరాల బలహీనత, భయం, గుండెదడ, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి,
ఆత్మవిశ్వాసం లోపించడం, ప్రేమ వైఫల్యం, మద్యం, సిగరెట్లు, పాన్‌పరాగ్, ఖైనీలకు
బానిస కావడం మరియు అనేక సమస్యలకు ఎంతోమంది నా వద్దకు వచ్చి
హిప్నోసైకోథెరపి ద్వారా పరిష్కరించుకున్నారు. సక్సెస్ అయ్యారు. ఇక మీ వంతు......
మీకు సమస్యలున్నా, సక్సెస్ కావాలన్నా, భవిష్యత్తులో స్థిరపడాలన్నా...

**నేనున్నాను !**

క్రాంతికార్

**క్రాంతికార్**

**MA(S), MA (PPM), MD(AM), HDSE, YCC, DAP, DJ.**
**HYPNO-PSYCHOTHERAPIST, CONSULTANT IN HRD & PSYCHOLOGY.**

**55-14-109, సీతమ్మధార జంక్షన్, విశాఖపట్నం 530 013. సెల్: 98481 90302 ☎ 2782204, 2721543**
www.krantikar.com, www.vidhatha.in


## ఏమిటి మీ సమస్య?

### తాగుడు - గంజాయి

**ప్రశ్న: మా కొడుకు 20 ఏళ్ళుగా ఒకటే తాగుడు. దానికి తోడు 7-8 ఏళ్ళ నుండి గంజాయి మొదలు పెట్టాడు. ఆరోగ్యం పూర్తిగా పాడయ్యింది. పెళ్ళిచేస్తే ఇవన్నీ తగ్గుతాయని మేనమామ కూతుర్నిచ్చి పెళ్ళిచేస్తే, మోసం చేసి పెళ్ళి చేసారంటూ 498 కేసు పెట్టింది. వీడు చూస్తే ఇలా! ఆ కేసు చూస్తే అలా! ఏం చేయాలో అర్థం కావడంలేదు. మా అబ్బాయి తాగుడు, సిగరెట్, గంజాయి అలవాటు మాన్పించ గలరా?**

- శ్రీమతి సుభద్ర

### డీఎడిక్షన్ థెరపీ

**జవాబు:** మీ అబ్బాయి సహకరిస్తే, తాగుడు, గంజాయి, సిగరెట్ అలవాట్లను ఒక నెలలోపు మాన్పించవచ్చు. ఎవర్షన్ థెరపి, డీసెన్సిటైజేషన్ థెరపీ ఇతర డీఎడిక్షన్ థెరపీల ద్వారా తగ్గించవచ్చు. ఒకవేళ పేషెంటు ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి ససేమిరా అంటుంటే, దొంగచాటుగా కలిపే కొన్ని పద్ధతులు ఉన్నాయి. వీటి ద్వారా 100 శాతం డ్రింకింగ్ మాన్పించవచ్చు.

### 15 ఏళ్ళకే డ్రింకింగ్ - స్మోకింగ్

**ప్రశ్న: మా అబ్బాయి వయస్సు 15 ఏళ్ళు. ఇంటర్‌లోకి వచ్చాడు. 10వ తరగతి నుండి డ్రింకింగ్, స్మోకింగ్ చేస్తున్నాడేమో అనే అనుమానం కల్గింది. ఇప్పుడు ఇంటర్‌లోకి వచ్చాక, 4-5 స్ట్రాంగ్ బీరులు తాగుతున్నాడట. 8-10 సిగరెట్లు కాలుస్తున్నాడట. కాలేజీకి వెళ్ళడు. ఎప్పుడు నెట్‌లో చాటింగ్ చేస్తూ ఉంటాడు. ఫోన్‌లో అమ్మాయిలతో మాట్లాడుతూనే ఉంటాడు. ఏమయినా అంటే ఎదురు తిరిగి మాట్లాడతాడు. అరుస్తాడు! ఇంట్లో సామానులు బ్రద్దలుకొడతాడు. బైక్ కొనమని గోల పెడితే కొని ఇచ్చాము. అదేసుకుని ఆవారాగా తిరుగుతాడు. ఎప్పుడూ ఫ్రెండ్స్, సిగరెట్లు, తాగుడే. ఇంత చిన్నవయస్సులో ఈ అలవాట్లేమిటో తెలియడం లేదు. నా కొడుకు ఈ వ్యసనాలనుండి బయట పడగలడా?**

శ్రీమతి సంధ్య

### పర్సనాలిటీ డిజార్డర్

**జవాబు:** ఈనాటి యువకులెంతో మంది రక-రకాల పర్సనాలిటీ డిజార్డర్లతో బాధపడుతున్నారు. ఒకనాడు డ్రింక్ చేయాలంటే భయపడుతూ-భయపడుతూ ఏ పాతికేళ్ళ వయస్సులోనో దొంగచాటుగా చేసేవారు. 20 ఏళ్ళ వయస్సులో సరదాకి దొంగచాటుగా ఓ సిగరెట్ కాల్చడానికి నానా కష్టపడేవారు. నేడు 8వ తరగతి నుండి ఇవన్నీ రుచిచూస్తూ, ఇంటర్‌కు

వచ్చేటప్పటికే చేయి జారిపోతున్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, సోషల్ నెట్‌వర్కింగ్, సెల్‌టాక్‌లు, చాట్‌లు, టీవీక్షణాలు అంతా సైబర్ పొల్యూషన్. దాని ప్రభావానికి గురైన వారు ఎందుకూ పని చేయరు. వారిలో వ్యక్తిత్వాన్ని వికసింపచేస్తూ బిహేవియర్ మాడిఫికేషన్ విధానాలతో ఆలోచన, ప్రవర్తన మార్చవలసి ఉంటుంది. ఈ వయస్సులో పిల్లలు పూర్తిగా ఎడిక్టయ్యి ఉండరు. కాబట్టి డీఎడిక్షన్ థెరపీలు అవసరం లేదు. మీ అబ్బాయిని తీసుకురండి. ఓ 21 రోజుల్లో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తాను. రానంటే కొంతకాలం తాగుడు, సిగరెట్ వ్యసనాలు మానడానికి దొంగచాటుగా ఆహారంలో కలిపే హెర్బల్స్ వాడుకొని, ఆ తరువాత మా థెరపీకు తీసుకురండి. శుభం.

## పెళ్ళంటే భయం!

**ప్రశ్న: నేను లారీ ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్ చేస్తున్నాను. నాకు 12 లారీలున్నాయి. మా నాన్నగారు హార్ట్ ఎటాక్‌తో చనిపోయారు. మా బాబాయిగారు కేన్సర్‌తో చనిపోయారు. మా ఇంట్లో నేనే అందరి బాధ్యత తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. అప్పటి నుండి నేను చనిపోతానేమో, నాకూ హార్ట్‌ఎటాక్ వస్తుందేమో అని భయం ప్రారంభం అయ్యింది.**

**పెళ్ళిచేసుకుంటే భార్య విధవరాలయిపోతుంది, ఆమాత్రం దానికి పెళ్ళెందుకని భయం స్టార్టయ్యి, కళ్ళు తిరిగి, హార్ట్ ఎటాక్‌లా వచ్చి పడిపోయాను. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పెట్టారు. బి.పి. విపరీతంగా పెరిగిపోయింది. అప్పటినుండి బి.పి.కు, కొలెస్ట్రాల్‌కు మందులు వాడుతున్నాను. భయం, ఊపిరిసలపకపోవడం, విపరీతమైన చెమటల్లు పట్టి, మైకం కమ్మినట్లయి పోతోంది. పెళ్ళిమాటెత్తి నపుడల్లా ఇలాగే అయిపోతుంది. నేను ఏమి చేయాలి?**

## పేనిక్ డిజార్డర్

**జవాబు:** మీరు ఫోబిక్ డిజార్డర్, పేనిక్ డిజార్డర్‌లతో బాధపడుతున్నారు. మీ నాన్నగారు, బాబాయిలకు సిగరెట్లు, తాగుడు అలవాట్లుండేవి కదా! తప్పనిసరిగా ఈ వ్యసనాలున్నవారికి అనారోగ్యసమస్యలు వచ్చి తీరుతాయి. మీకూ ఆ అలవాట్లు ఉంటే, మీరూ అలాగే సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. సో, మీకు తాగడం, సిగరెట్లు అలవాట్లుంటే మానేయండి. ఇక కొలెస్టరాల్ తగ్గడానికి మందులిస్తున్నారంటే, మీకు పెగ్గుతోబాటు, ఎగ్గు తింటుంటే కొలెస్ట్రాల్ పెరిగి పోతుంది. ఎగ్గు–పెగ్గూతో ఒబెసిటి సమస్యలొస్తాయి. స్మోకింగ్ ద్వారా హై బి.పి. వస్తుంది. అందుకే బి.పి. తగ్గించే మందులు పెట్టారు. ఇదంతా ఒక ఎత్తయితే, మీలో భీకరమైన భయస్తుడున్నాడు. ఆ భయం వల్లకూడా బి.పి. పెరుగుతుంది. ఊపిరి సలపదు. దీన్ని హైపర్ వెంటిలేషన్ అంటారు. ఇక హార్ట్‌ఎటాక్ వస్తే ఎలా ఉంటుందో, అలాగే అన్ని లక్షణాలు ఉంటాయి. దీన్ని 'సూడో హార్ట్‌ఎటాక్' అంటారు. ఇటువంటి ఎటాక్‌లు రావడాన్ని సైకాలజీలో 'పేనిక్ డిజార్డర్' అంటారు. దీన్నే కార్డియాలజిస్టులు "కార్డియక్ న్యూరోసిస్" అంటారు. మీరు థెరపీలో చేరితే వచ్చే నెలకల్లా మిమ్మల్ని గ్రీకు వీరుడిలా మారుస్తాను.

## ఆస్ట్రేలియాలో నడుం నొప్పి

**ప్రశ్న: నేనొక మెరైన్ ఇంజనీర్‌ని. ప్రపంచంలో అన్ని దేశాలు తిరుగుతాను. ఒకసారి నాకు నడుం నొప్పి వచ్చింది. షిప్ ఆస్ట్రేలియాకి వెళ్ళిన తరువాత డాక్టర్లు టెస్ట్‌చేసి, ఏమిలేదని నాలుగు రోజులు రెస్ట్ అవసరం అని ప్రిస్క్రిప్షన్ ఇచ్చారు. అప్పటినుండి ఇప్పటివరకు తిరగని డాక్టరులేరు. చేయించని వైద్యం లేదు. C.T. స్కానింగులు, M.R.I లు ఎన్నో చేసారు. ఏమీ లేదంటూనే మందులు రాస్తున్నారు.**

**నేను చిన్నప్పటినుండి భయస్తుణ్ణి. ఎవరితో మాట్లాడాలన్నా భయం. అటువంటిది ఒంటరిగా మొదటిసారి దేశాలన్నీ తిరగడంతో తీవ్రమైన ఒత్తిడికి గురయ్యాను. గుండెదడ, ఆందోళన పెరిగాయి. అందరూ నన్నే చూస్తున్నారనే భావం మొదటినుండి ఉండేది.**


**మీ ఊరిలో క్రాంతికార్!**

స్కూళ్ళు, కాలేజిలు, కమ్యూనిటీ సెంటర్లు, స్వచ్ఛంద సంస్థలు, యూత్ ఆర్గనైజేషన్‌లు, అభిసారిక ఏజెంట్‌లు, డాక్టర్లు కోరుకుంటే మీ ఊరిలో డా॥ క్రాంతికార్ ప్రోగ్రాం ఇవ్వగలరు. ఆఖరికి మీ బంధువులు, మిత్రులు మీ కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నా ఓ.కె!



వివరాలకు సంప్రదించండి!
98481 90302

## క్రాంతికార్ సరికొత్త ఎడిషన్‌లు విడుదలయ్యాయి!




అమ్మా-నాన్న-పిల్లలు
₹.100




మనసే ఒకపూలతోట
₹.100




పరీక్షల్లో విజయం మీకే
₹.60




హలో బావున్నారా?
₹.100


ఇప్పుడు రెండేళ్ళనుండి ఉద్యోగానికి రిజైన్ చేసి ఇంట్లోనే ఉంటున్నాను. ఇంతా చదివించి, ఇంట్లోనే ఉంటున్నందుకు కుటుంబ సభ్యు లంతా డిప్రెషన్‌కు గురయ్యారు. నాకు నొప్పి తగ్గదా?

కిరణ్‌కుమార్

## సొమటోఫార్మ్ పెయిన్ డిజార్డర్

**జవాబు:** మీకు నడుం నొప్పికన్నా మనస్సు నొప్పి ఎక్కువ. నడుం నొప్పి రిపోర్ట్‌లలో ఏ అబ్‌నార్మాలిటీ లేదని కలిసినపుడు, శరీరం సమస్యలకంటే మానసిక సమస్యలే ఎక్కువ ఉంటాయి.

మీకు మొదటినుండి యాంగ్జయిటీ, డిప్రెషన్ ఉంది. వాటివల్ల శరీరంలో ఎన్నో నొప్పులు రావడం సహజం. మానసిక సమస్యల్లో తీవ్రమైన శారీరక బాధలు, నొప్పులు కల్గజేసే రుగ్మతలు సొమటైజేషన్ డిజార్డర్, సొమటోఫార్మ్ పెయిన్ డిజార్డర్ అంటారు.

శారీరక జబ్బుల్లా కన్పించినా ఇవి మానసిక జబ్బులే. మనస్సు కుదుటపడితే చాలా మట్టుకు నొప్పి తగ్గుతుంది. ఇంకా మిగిలి ఉన్న నొప్పి మీ ఆర్థోపెడిక్ డాక్టర్లు వాడించే మందులవల్ల తగ్గుతుంది.

## మా పాప అల్లరే ! అల్లరి !

ప్రశ్న: మావారు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా చేస్తున్నారు. వయస్సు 57 సంవత్సరాలు. నాకు 50 ఏళ్ళు. మాకు పిల్లలు లేకపోతే ఒక అనాథను పెంచుకుంటున్నాము. కాని తనకు ఆ విషయం తెలియదు. మేము మా అమ్మాయి లాగే పెంచుకుంటు న్నాము. ఎవరికీ తను పెంపుడు కూతురని తెలియదు.

మేము ఎంత బాగా చూస్తున్నామో తను అంత దారుణంగా ప్రవర్తిస్తుంది. ఎప్పుడు చాక్లెట్‌లు, ఐస్‌క్రీములు తింటుంది. కంటిన్యూగా టి.వి. చూస్తూనే ఉంటుంది. అల్లరే అల్లరి. చెప్పిన మాట వినదు. అబద్ధాలు, దొంగతనాలు మొదలు పెట్టింది. తనని చూసి నాకు పిచ్చిఎక్కి పోతుంది. మా పాప మామూలు అయ్యే పరిస్థితి లేదా?

ఓ తల్లి

## ADHD - కాండక్ట్ డిజార్డర్

**జవాబు:** మీ పాప రక-రకాల మానసిక, ప్రవర్తనా సమస్యలతో బాధ పడుతోంది. ఆమెకు టీచింగ్, ట్రైనింగ్, ట్రీట్‌మెంట్ అనే మూడు పద్ధతుల్లో సమస్యని పరిష్కరిస్తాం. ఇదే కాలంలో 'అబ్‌నార్మల్' పిల్లలతో ఎలా ప్రవర్తించాలో తెలుసుకోడానికి తల్లి-దండ్రులిద్దరు పాజిటివ్ పేరెంటింగ్ క్లాసులకు హాజరు కావడం తప్పని సరి.

ఓపికతో మేము చెప్పే సూచనలు పాటిస్తే, మీ పాప బాగు పడుతుంది. అలాగే మీ ఇద్దరూ పిల్లల్ని చూసే పద్ధతిని కూడా మార్చుకోవడం చాలా అవసరం.


## క్రాంతికార్ గారి రచనలు (సైకాలజీ - వ్యక్తిత్వవికాసం)

| | |
|---|---|
| అమ్మ-నాన్న-పిల్లలు | రు. 100 |
| మనసే ఒక పూలతోట | రు. 100 |
| వ్యక్తిత్వ వికాసం | రు. 50 |
| మానసిక సమస్యలు-పరిష్కారాలు | రు. 100 |
| సంసారం - సైకాలజి | రు. 30 |
| సక్సెస్ 6వ ముద్రణ | రు. 75 |
| క్రాంతికీయం | రు. 40 |
| హలో బావున్నారా? | రు. 100 |
| పరీక్షల్లో విజయం మీకే! | రు. 60 |
| బిహేవియర్ మాడిఫికేషన్ | రు. 50 |
| సెక్స్ సైకాలజీ | రు. 70 |
| సెల్ఫ్ హెల్ప్ హిప్నాటిజమ్ | రు. 30 |
| మీ సైకాలజీ కౌన్సిలింగ్ -1 | రు.25 |
| మీ సైకాలజీ కౌన్సిలింగ్ -2 | రు.25 |
| మీ సైకాలజీ కౌన్సిలింగ్ -3 | రు.25 |
| మీ సైకాలజీ కౌన్సిలింగ్ -4 | రు.25 |
| మీ సైకాలజీ కౌన్సిలింగ్ -5 | రు.25 |
| SUCCESS WITH SELF-HYPNOTISM | Rs.50 |
| COMMON PSYCHOLOGICAL PROBLEMS & SOLUTIONS | Rs.50 |
| SEVERE STRESS TO SUPER RELAXATION | Rs.50 |




**Dr. D V R Poosha** PhD

Fellow, Council of Sex Education and Parenthood International,
Life Member, Indian Assoc. Sex Educators, Counselors and Therapists,
Consultant - www.SexualHealth.com


*సెక్సు సమస్యలు, సందేహాలు ఏమున్నా...*
*సంతానం కలగకున్నా...*
*చికిత్స సలహాలు ...*

మీ సందేహాలు, సమస్యలు పంపవలసిన ఎడ్రస్:


**అభిసారిక**
**40, ఇండస్ట్రియల్ ఎస్టేట్,**
**సామర్లకోట - 533 440.**
**ఫోన్ : 0884 - 2327454**


మీ పేరు, పూర్తి ఎడ్రస్ తప్పనిసరిగా రాయాలి. (ఆ వివరాలు ఎట్టిపరిస్థితుల్లోనూ పత్రికలో ప్రచురించబడవు) వ్యక్తిగతంగా జవాబు కోరితే స్వంత అడ్రసు రాసిన కవరు, 5 రూ॥ల స్టాంపులు జతపరచాలి.

# అడగండి చెప్పుతాను

## గర్భవతితో రతి

ప్రశ్న: నేను మీ పుస్తకాలు రెగ్యులర్‌గా చదువుతూంటాను. అవి నా సంసార జీవితంలో ఎంతో హెల్ప్ చేశాయి. నాలో ఉన్న అపోహలను పోగొట్టి సుఖప్రదమైన సెక్సులైఫ్‌ని గడపడానికి దోహదం చేశాయి. ఎంతో కాలంగా తండ్రి కాలేకపోయిన నా ఫ్రెండ్ ఒకడు మీ బుక్స్ ఫలితంగా తండ్రి కాబోవుచున్నాడు. గర్భాశయంసంచి వెనక్కి ఒరిగి ఉండటం కారణమయి ఉంటుందని అనుమానపడి దానికి మీరు చెప్పిన జాగ్రత్తలు పాటించాక, తన ప్రయత్నం ఫలించింది.

మీరు ఎన్నో పుస్తకాలలో గర్భవతితో అవలంబించదగిన రతి విధానాలను తెలిపినా కొన్ని సందేహాలు ఉన్నాయి. ఒక పద్ధతి గురించి వ్రాసేటప్పుడు ఈ పద్ధతిలో గర్భవతితో రతి చేయవచ్చని వ్రాశారు. కాని అదే రతి విధానం వేరొక పుస్తకంలో వ్రాసేటప్పుడు ఈ విషయం ప్రస్తావించలేదు. గర్భవతితో అవలంబించ దగ్గ అన్ని రతి పద్ధతులనూ, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరంగా ఎక్కడా వ్రాయలేదు. ప్రస్తుతం నాభార్య గర్భవతి. రెండవ నెల. రతి జరిపితే ఎక్కడ గర్భస్రావం అయిపోతుందోనన్న భయంతో గర్భం వచ్చిన దగ్గరనుంచి రతిలో పాల్గొనటం మానేశాము. కాని నేను రతిలో పాల్గొనకుండా ఉండలేక పోవుచున్నాను.

కాబట్టి మీరు నాకు గర్భవతితో ఏఏ నెలల్లో ఏ ఏ విధానాలు అవలంబిస్తూ రతి జరపవచ్చో క్లియర్‌గా తెలియపర్చండి. “గర్భవతితో రతి విధానాలు” అనే పుస్తకాన్ని ప్రచురిస్తే బాగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది అందరు భార్యాభర్తలు ఎదుర్కొనే సమస్య. గర్భం ధరించిన 9 నెలలు రతిలో పాల్గొనకుండా ఉండటం కష్టం. రతిలో పాల్గొంటే గర్భస్రావమయిపోతుందని భయం. ఇలా ఎంతోమంది భయంతో రతిలో పాల్గొనలేక పోతున్నారు. కొంత మంది భార్య గర్భవతిగా ఉన్నప్పుడు పరస్త్రీ సంభోగానికి పాల్పడుతున్నారు. కాబట్టి మీరు ఇలాంటి బుక్‌ని ప్రచురించి ఎంతోమంది సమస్యల్ని తీర్చవచ్చు. ఎంతోమందికి మేలు చేయవచ్చు.

**- రావు, హైదరాబాదు**

జవాబు: మేం కొన్ని పుస్తకాలలో గర్భవతులతో పాటించదగిన

రతి భంగిమలు వివ రిస్తూ, అవే భంగిమల్ని మరోచోట ప్రస్తావించినప్పుడు ఈ పాయింటు మెన్షన్ చెయ్యకపోవడానికి ప్రత్యేక కారణం అంటూ ఏమీ లేదు. అక్కడ ఆ ప్రసక్తి అప్రస్తుతం కావడమో, లేదా ప్రధాన ఉద్దేశ్యం అది కాకపోవడమో అయి ఉంటుంది అంతే! ఇక మీరు లేవనెత్తిన ముఖ్యాంశం విషయానికొస్తే- కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి.

1. గర్భవతికి సెక్సు కోరిక లుంటాయా?

2. అసలు గర్భవతితో రతి జరపవచ్చునా?

3. 'కూడదు' అయితే ఎందుకు?

4.'వచ్చును' అయితే ఎన్నో నెల దాకా?

5. ఏయే పద్ధతుల్లో కలవవచ్చును?

## సెక్సు కోరికలుంటాయా?

గర్భవతి శరీరంలో హార్మోనుల నిష్పత్తి చాలా మారుతుంది. గర్భం నిలబెట్టడానికి పనికొచ్చే హార్మోనే అత్యధికంగా ఉత్పత్తి అవుతూంటుంది. దానికి అనుబంధంగా, మిగతా హార్మోనుల రాశిలో కూడా తేడాలు ఏర్పడతాయి. కనుక సెక్సు కోరికల మీద, స్పందనల మీద, కొంత ప్రభావం ఉండటం సహజమే. అయితే వాస్తవంలో అందరు స్త్రీలకి సెక్సు కోరికలు తగ్గవు. కొందరికి పెరుగుతాయి. కొందరికి తగ్గుతాయి. కొందరికీ ఏమీ మారవు.


### స్వయంగా సంప్రదించాలంటే

తమ సమస్యలకు సలహాలు, చికిత్స నిమిత్తం **డా॥ పూషా** గారిని స్వయంగా సంప్రదించాలంటే పాఠకులు **సామర్లకోట, ఇండస్ట్రియల్ ఎస్టేటు** లోని **అభిసారిక కార్యాలయానికి** రావచ్చును.

